# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 19-03-2024 | సంపుటి: 17 | సంచిక: 09 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రష్యా అధ్యక్షుడుగా పుతిన్

**మరోమారు ఘన విజయం**
**మరో ఆరేళ్లపాటు అధ్యక్షభవనంలో పుతిన్**
**అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగిన చరిత్ర**



మాస్కో,మార్చి18: రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరోమారు పగ్గాలు చేపట్టను న్నారు. ఆయన ఎన్నిక లాంఛనం కానుంది. రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఘన విజయం సాధించారు. మూడు మిగతా 2లో..

## 21లోగా వివరాలు సమర్పించాల్సిందే

**ఎస్‌బిఐకి మరోమారు సుప్రీం ఆదేశాలు**



న్యూఢిల్లీ,మార్చి18: ఎన్నికల బాండ్లకు సంబంధించిన యునిక్ సీరియల్ నంబర్లను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ నెల 21వ తేదీలోగా తమ వద్ద ఉన్న మిగతా 2లో..

# గవర్నర్ తమిళిసై రాజీనామా

## ధృవీకరించిన రాజ్‌భవన్ వర్గాలు

రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ
రానున్న ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ
తెలంగాణను వదిలి వెళ్లడం బాధగానే ఉంది



హైదరాబాద్,మార్చి18: గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి తమిళసై పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ మిగతా 2లో..



# తెలంగాణ వికాసంకోసం బిజెపికి ఓటేయండి

తాను మహిళాశక్తిని నమ్ముకున్నాను
రోజురోజుకు పెరుగుతున్న బిజెపి బలం
మూడోసారి గెలుపు బిజెపిదే
కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే
లిక్కర్ కేసుతో ఢిల్లీకిచేరిన అవినీతి డబ్బు

## కవిత కేసుపై జగిత్యాలసభలో ప్రధాని మోడీ



జగిత్యాల,మార్చి18: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాలలో జరిగిన విజయసంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారిని ప్రజలకు పరిచయం చేశారు. విపక్షాల ఇండియా కూటమిలో మిగతా స్టేట్ రౌండప్ లో

## లిక్కర్ స్కామ్‌లో కవితే కీలక సూత్రధారి

ఆప్‌కు వందకోట్లు చేర్చడంలో కీలక పాత్ర
కేసులో దేశవ్యాప్తంగా 15మంది అరెస్ట్
మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశాం
దర్యాప్తు సంస్థ ఈడీ సంచలన వివరాలు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి18: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యక్తి అని తేలింది. దర్యాప్తు సంస్థ ఇదే విషయాన్ని ప్రకటించింది. కవిత అరెస్టుపై దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక ప్రకటన విడుదల మిగతా స్టేట్ రౌండప్ లో

# ప్రతి రహస్యం చెప్పాల్సిందే!

ఎన్నికల్లో ఈసి నిబంధనలు
రోజువారీ ఖర్చులు తెలపాల్సిందే
కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన
నగదుతో వెళితే రుజువులు ఉండాల్సిందే
50వేలకు మించితే ఆధారాలు చూపాల్సిందే
తెలంగాణలో 3 కోట్ల 30 లక్షల మంది ఓటర్లు..
రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచన



న్యూఢిల్లీ,మార్చి18: లోక్‌సభ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ తేదీలు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా ఎన్నికల వేడి రాజుకుంది. అభ్యర్థుల ప్రకటనతో ప్రధాన పార్టీలు తలమునకలయ్యాయి. గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నాయి. ఎన్నికలు అనగానే ఎంతో వ్యయంతో కూడుకున్న వ్యవహారం. ఒక్కో అభ్యర్థికి లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుంది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మార్గదర్శకాలు విడుదల చేసింది. లోక్‌సభ అభ్యర్థులెవరూ రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయరాదని అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థి నామినేషన్ దాఖలుతో పాటు రోజువారీ ఎన్నికల ఖర్చులను డైరీలో నమోదు చేయాలి. ఎన్నికల క్రతువు పూర్తయ్యేంత వరకు అన్ని లెక్కలను రాసుకోవాలి. ఓటర్ల సంఖ్య ఆధారంగా ఈసీ గరిష్ఠ వ్యయ పరిమితిని నిర్ణయిస్తుంది. రాజకీయ పార్టీలకు ఈ మిగతా 2లో..

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

**నిముషం గడువు ఎత్తేసిన బోర్డు**
**పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు**

హైదరాబాద్,మార్చి18: తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి. 18నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి టెన్త్ పరీక్షలు మొదలయ్యాయి. ఇప్పటికే పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈ ఏడాది 5.05 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈసారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి ఇస్తామని అధికారులు తెలపడంతో విద్యార్థులుఉ మిగతా 2లో..



# బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

కండువా కప్పి ఆహ్వానించిన గులాబీ బాస్
ఎవరెన్ని విమర్శలు చేసినా.. తనదారి రహదారి
మీడియాతో ఆర్ఎస్పీ వెల్లడి.. గొర్రెల మందలో ఒకడిని కాలేను
పొగుడుతూనే బెదిరిస్తున్న రేవంత్
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాటు సమాధానం

హైదరాబాద్,మార్చి18: ఎట్టకేలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ కు గులాబీ కండువా కప్పిన కెసిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో పలువురు నేతలు చేరారు. ఈ మేరకు తెలంగాణ భవన్ నుంచి నేరుగా గజ్వేల్‌లోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు భారీ ర్యాలీగా చేరుకున్నారు. గజ్వేల్ లోని ఎర్రవెల్లి కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. తెలంగాణ భవన్‌కు వెళ్లేముందు ప్రొపెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిగతా స్టేట్ రౌండప్ లో



## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**ఆరు రాష్ట్రాల్లో హోం సెక్రటరీల తొలగింపు**

న్యూఢిల్లీ,మార్చి18: లోక్ సభ ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాలకు చెందిన హోంశాఖ సెక్రెటరీలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ఆరు రాష్ట్రాల్లో హోంశాఖ కార్యదర్శిని తొలగిస్తూ మిగతా 2లో..

## ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు వేయండి

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కోరిన బిఆర్ఎస్
అనర్హత నుంచి దానం తప్పించుకోలేరు
స్పీకర్ త్వరగా వ్యవహారం తేల్చాలి: వినోద్

హైదరాబాద్,మార్చి18: కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో పాడి కౌశిక్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరామని తెలిపారు. యాక్షన్ తీసుకుంటామని స్పీకర్ చెప్పినట్లు పేర్కొన్నారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మా పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మిగతా 2లో..



# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాల్లో మోడీ జోష్

సార్వత్రిక ఎన్నికల నగారా మోగడం ఆలస్యం..బిజెపి రంగంలోకి దూకింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మోడీ పర్యటనతో జోష్ నింపింది. ఏకకాలంలో రెండు రాష్ట్రాల్లో మోడీ సభలు విజయవంతం అయ్యాయి. మల్కాజిగిరిలో రోడ్ షోతో మొదలు, నాగర్ కర్నూలు, జగిత్యాలలో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. అలాగే ఎపిలో కూడా మోడీ శంఖారావం పూరించారు. టిడిపి-జనసేన కూటమితో కలసి తొలిసారిగా ఎన్నికల రంగంలోకి దిగారు. మోడీ రాకతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అలాగే చేరికలను కూడా బిజెపి ప్రోత్సహిస్తోంది. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరేవారితో బిజెపి కొంత బలం పుంజుకుంది. మోడీ గ్యారెంటీ పేరుతో ఎక్కడికి వెళ్లినా ప్రధాని మోడీ మార్మోగిస్తున్నారు. జైభారత్, జాశ్రీరామ్ నినాదాలు మోగిస్తున్నారు. ప్రజలు కూడా మోడీపట్ల సానుకూలతనే ప్రకటిస్తున్నారు. స్థానికంగా బిజెపికి ఎలాంటి బలం లేకున్నా మోడీ మేనియా ఉందనడంలో సందేహం లేదు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో బిజెపి తీరుగలేని ఆధిపత్యం సాధించింది. బిజెపికి ప్రత్యామ్నాయం అంటూ తొడగొట్టిన పార్టీలన్నీ చతికిల పడ్డాయి. మోడీ, అమిత్ షాల వ్యూహం ముందు ఇప్పుడు ఎవరి వ్యూహం పనిచేయడం లేదు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఎలాంటి వ్యూహం అనుసరిస్తాయన్నదే ముఖ్యం. ఎందుకంటే మోడీ వ్యూహం ఇప్పటికే సిద్ధం అయి ఉంటుంది. అది ఏంటన్నది త్వరలో బయటకు రానుంది. ఈ క్రమంలో విపక్షం నుంచి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిగా ఎవరు ఉంటున్నది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్‌తో కలసి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిని ప్రకటించే విషయంలో ఏ ఒక్క పార్టీ కూడా ఇప్పటికీ ప్రయత్నాలు మొదలు పెట్టలేదు. ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కెసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో చలతికిల పడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు తరవాత అనూహ్యంగా బీహార్ సిఎం నితీశ్ కుమార్ మరోమారు ఎన్డీఎ గూటికి చేరడంతో ఇండియా కూటమి బలహీనపడింది. ఎపిలో జగన్ ప్రభుత్వం తీరుపై మోడీ తొలిసారిగా ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిపైనా మోడీ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో మరోసారి పీఠమెక్కడానికి బిజెపి సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు ఇదే సరైన సమయం అయినా అది గట్టిగా నిలబడలేక తంటాలు పడుతోంది. ఎన్నికల్లో ఎన్‌డిఎకు గట్టి పోటీ ఇస్తారా లేదా అన్నది చూడాలి. విపక్షాలు ఐక్యతకు కూడా ఇదో పరీక్ష. ఇక్కడి నుంచే ఇక ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగితే సానుకూల అవకాశాలు ఉంటాయి. మోడీని ఎన్నికల్లో మాత్రమే ఎదరించకుండా..మోడీ విధానాలను ఎదరించేందుకు ఇక నిరంతరంగా శ్రమించాల్సిన బాధ్యతను తీసు కుంటేే తప్ప ప్రజలు నమ్మరు. అందుకు ప్రాంతీయ పార్టీలు అనుసరించే వ్యూహం ఏంటన్నది మున్ముందు బయటపడనుంది. ఇదిలావుంటే లోక్‌సభ ఎన్నికలు తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలకూ విషమ పరీక్షగా ఉండబోతున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలంటే ఆ పార్టీ కనీసం ఓ పది లోక్‌సభ సీట్లు గెలవగలగాలి. లేకుంటే కష్టమే కాగలదు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కొట్టేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తన ఆకాంక్ష నెరవేరాలంటే కనీసం ఐదారు స్థానాలు గెలుచుకోవాలి. మూడు నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి విచిత్రమైన పరిస్థితిలోకి జారిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలైనా గెలుచుకొని సగం పైగా స్థానాలలో ద్వితీయ స్థానంలో నిలబడని పక్షంలో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ప్రస్తుత అంచనాల ప్రకారం భారత రాష్ట్ర సమితి ఒకటి రెండు స్థానాలైనా గెలుస్తుంది అన్న ప్రశ్న రాజకీయ పరిశీలకుల నుంచి వినిపిస్తోంది. ఎందుకంటే ఆ పార్టీలో ఇప్పుడు పోటీకి అభ్యర్థులు వెనక్కి తగ్గారు. దక్షిణ తెలంగాణలోని కొన్ని స్థానాలలో ఆ పార్టీ ద్వితీయ స్థానానికే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధాన పోటీ కాంగ్రెస్-బీజేపీ మధ్యనే కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం బలంగా వ్యాపిస్తోంది. మరోవైపు బిఆర్‌ఎస్ నుంచి ఎంపిలు, ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అలాగే సిట్టింగ్ ఎంపీలు కొందరితో పాటు మాజీ ఎంపీలు సైతం పార్టీని వదిలి బీజేపీలో చేరుతున్నారు. ఎన్నికల వరకు ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా పార్టీకి అండగా ఉంటారా? అన్న సందేహాలు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యులతో టచ్‌లోకి వెళ్లారు. దానం లాంటి వారు అడుగేశారు. కాంగ్రెస్ గేట్లు తెరిచిందని సిఎం రేవంత్ ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే విషయంలో ఇంతకాలం విముఖంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మనసు మార్చుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. గతంలో కేసీఆర్‌కు కూడా ఇలాగే వ్యవహరించి తోవచూపారు. ఇకపోతే జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన తొలి సభ సక్సెస్ అయ్యింది. ఏపీ సీఎం జగన్ అధికారం, డబ్బు అండతో విర్రవీగుతున్నారని మూడు పార్టీల నేతలు విరుచుకుపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ఏర్పాటు చేసిన 'ప్రజాగళం' బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలతో సీఎం జగన్ బినామీలు రూ.40 వేల కోట్లు దోచేశారు. రాష్ట్రం డ్రగ్స్ కు రాజధానిగా మారింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి దిగజారిపోయింది. ఏపీకి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఇలా జగన్ అవినీతి వల్ల ఎపి అభివృద్ధి వెనక్కి పోయిందని విరుచుకుపడ్డారు. మొత్తంగా టిడిపి కూటమిలో మోడీ రాకతో జోష్ నిండింది. రెండు రాష్ట్రాల్లో మోడీ మేనియా ఏ మేరకు పనిచేస్తుందో చూడాలి.

## తమిళనాడు టూర్‌లో బాంబు బెదిరింపు

### ప్రధాని మోడీకి భద్రత కట్టుదిట్టం

కోయంబత్తూర్,మార్చి18: దక్షిణాది రాష్ట్రాలే లక్ష్యంగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గత కొద్దిరోజులుగా కేరళ, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో మోడీ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఎన్డీఏకి 400 సీట్లు ఇవ్వాలని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ, కర్ణాటకలో ఎన్నికల ప్రచారం ముగియగానే తమిళనాడు కోయంబత్తూర్‌లో మోడీ భారీ రోడ్ షో నిర్వహించారు. అయితే మోడీ రోడ్ షో నేపథ్యంలో బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు కోయంబత్తూర్‌లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. వాస్తవానికి తొలుత మోడీ షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. అనంతరం మద్రాస్ హైకోర్టు అనుమతి ఇవ్వడంతో మోడీ భారీ ఎత్తున రోడ్ షో నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కోయంబత్తూరు పర్యటనకు కొన్ని గంటల ముందే బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ వార్తల నేపథ్యంలో భారీ భద్రత మధ్య కోయంబత్తూరులో రోడ్‌షో నిర్వహించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో కూడా ఐదు అంచెల భద్రతను అమలు చేశారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , కోయంబత్తూర్ సిటీ పోలీస్ మరియు అనేక ఇతర విభాగాల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీల తర్వాత మోడీ రోడ్ షో నిర్వహించారు. నగరంలోని మెట్టుపాళయం దగ్గర ప్రారంభమైన మోడీ రోడ్ షో.. ఆర్‌ఎస్ పురం దగ్గర ముగియనుంది. అనంతరం కన్యాకుమారిలో జరగనున్న సభలో మోడీ మాట్లాడనున్నారు.గత శనివారమే దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19న పోలింగ్ ప్రారంభమై జూన్ 1న ముగియనుంది. జూన్ 4న ఫలితాలు విడుదలకానున్నాయి. ఇదిలా ఉంటే ఈసారి ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువ దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది. మోడీ ఎక్కువ సార్లు ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఎక్కువగా పర్యటిస్తున్నారు. సౌతిండియాలో బీజేపీకి మొదటి నుంచి బలం తక్కువగా ఉంటుంది. అందుకోసమే ఈసారి మోడీ దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ప్రతి రహస్యం చెప్పాల్సిందే!

మొదటిపేజీ తరువాయి..

పరిమితి నుంచి మినహాయింపు ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో గరిష్ఠ వ్యయ పరిమితి 20 ఏళ్లలో దాదాపు 4 రెట్లు పెరిగింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈ సమయంలో అభ్యర్థులు లేదా కార్యకర్తలు తమ వద్ద రూ.50 వేలకు మించి నగదు ఉంచుకోవడానికి వీలు లేదు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, టీ, బిస్కెట్లు, బెలూన్‌లు వంటి ప్రతి వస్తువుపై ఖర్చు వివరాలను చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం సైతం ఈ ఖర్చులకు ధరలు నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ ఆఫీసు అ÷-దదె రూ. 5000 కాగా నగరాల్లో రూ.10,000గా స్పష్టం చేసింది. కప్పు టీ ధర రూ.8 కాగా సమోసా ధర రూ.10. బర్ఫీ కిలో రూ.200, బిస్కెట్లు రూ.150, బ్రెడ్ పకోడా రూ.10, శాండ్‌విచ్ రూ.15, జిలేబీ రూ.140గా నిర్ణయించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదును వెంట తీసుకెళ్లకూడదని తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ రాష్ట్ర ప్రజలకు సూచించారు. ఒకవేళ అంతకుమించి నగదు వాళ్లు తీసుకెళ్తున్నట్లయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఇతర పత్రాలు వెంట తీసుకెళ్లాలని చెప్పారు. ఫిర్యాదుల కోసం సీ విజిల్ యాప్ ఉంది.

నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో వెబ్ ద్వారా, కాల్ సెంటర్ 1950కి కాల్ చేసి ఫిర్యా చేయవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాలో కంయిట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం మినహాయింపులతో ఇంటి నుంచి ఓటు వేయనున్న వారు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటి వద్ద ఓటింగ్ పక్రియ అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ తరువాత మూడు, నాలుగు రోజులకు మొదలుపెడతామని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్ర సీఈవో వికాస్ రాజ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు వెల్లడించారు. అత్యవసర సర్వీసులు అనే విభాగాలకు చెందిన ఉద్యోగులు ఈసీ నిర్ణయించి నట్లుగా పోస్టల్ ఓటింగ్ అవకాశం కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) వద్ద ఉంటుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ గతంలో తరహాలోనే చంచల్ గూడలో చేస్తారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 2.09 లక్షల మంది పోస్టల్, హోమ్ ఓటింగ్ జరిగిందని వికాస్ రాజ్ తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్, డీవో, పోలీస్ అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈఆర్వో, ఏఈఆర్వో, ఈవీఎం మోడల్ ఆఫీసర్లకు సాఫ్ట్ వేర్ వాళ్లతో ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని.. 57000 బీయూలు, 44,500 కంట్రోల్ యూనిట్, 48 వేల వీవీ ప్యాట్ మేషీన్ల అవసరం కాగా, తమ వద్ద అన్ని ఉన్నట్లు వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు ఉప ఎన్నిక ఉందని, దానికి కావాల్సిన బీయూలు, వీవీప్యాట్, సీయూలు 500 చొప్పున సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్లను సీఈఓ వికాస్ రాజ్ వివరించారు.రాష్ట్రంలో 3 కోట్ల 30 లక్షల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. హెూమ్ ఓటింగ్ కోసం ఫామ్ -డి దరఖాస్తులు తీసుకుంటున్నామని చెప్పారు. మరో మూడు రోజుల్లో హెూం ఓటింగ్ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆర్వో వద్ద పోస్టల్ ఓట్ అప్లికేషన్లు ఉన్నాయని వికాస్ రాజ్ తెలిపారు. ఆర్వో, డీఈఓ, పోలీస్ అధికారులకు ఢిల్లీలో శిక్షణ ఇచ్చామన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, సెక్టోరల్ స్థాయిలో కూడా శిక్షణ ఇచ్చామని వివరించారు. మరి కొంతమంది పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షా 85 వేల 612 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని వెల్లడించారు. 35, 356 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. 71,968 బ్యాలెట్ యూనిట్లు, 49,692 కంట్రోల్ యూనిట్లు, 54,353 వీవీ ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## గవర్నర్ తమిళసై రాజీనామా

మొదటిపేజీ తరువాయి..



అధ్యక్షురాలిగా తమిళసై పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.గవర్నర్ పదవి చేపట్టడానికి ముందు తమిళనాడు బీజేపీ చీఫ్‌గా వ్యవహరించిన ఆమె ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలోకి దిగనున్నారని సమాచారం. ఆమె రాజీనామాను రాజ్‌భవన్ కూడా ధృవీకరించింది. మూడేళ్ల పాటు తెలంగాణకు గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై రాజీనామా తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. గత సీఎం కేసీఆర్ తో ఢీ అంటే ఢీ అన్న సమయంలో కూడా ఆమె రాజీనామా చేయాలని కూడా ఆమె చెప్పలేదు. తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి తిరిగి రావాలనుకుంటున్నారు. 2019లో తెలంగాణకు తమిళిసై గవర్నర్‌గా వచ్చారు. తెలంగాణ తొలి మహిళా గవర్నర్ తమిళిసై కావడం విశేషం. మూడేళ్లకు పైగా తెలంగాణలో గవర్నర్‌గా విధులు నిర్వర్తించారు. గవర్నర్‌గా ఉండి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఘనత కూడా తమిళిసైదే. రాజ్‌భవన్ ముందు ఫిర్యాదు బాక్స్ పెట్టిన తొలి గవర్నర్‌గా ప్రసిద్ధి చెందారు. గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. తమిళనాడు లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నారని సమాచారం. చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారిలో.. ఏదో ఒకచోట పోటీ చేసే యోచనలో ఉన్నారు. నాడార్ సామాజిక వర్గానికి చెందిన తమిళిసై తిరునల్వేలి, కన్యాకుమారి నుంచి పోటీ చేస్తారని కూడా టాక్ నడుస్తోంది. దీనికి కారణం అక్కడ సొంత సామాజికవర్గం ఎక్కువగా ఉండటమే. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. తాను ఎప్పటికీ తెలంగాణ సోదరినే. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిసై పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ గెలవలేదు.

## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా మిజోరాం, హిమాచల్ ప్రదేశ్ లోని సాధారణ పరిపాలన విభాగం కార్యదర్శిని కూడా తొలగించారు. పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ని తొలగించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. బృహన్ ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్ తో పాటు పలువురు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను ఈసీఐ తొలగించింది. వీరితోపాటు మిజోరాం, హిమాచల్ ప్రదేశ్ లోని జీఏడీ కార్యదర్శులు, ముఖ్యమంత్రుల కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని తొలగించినట్లు తెలుస్తోంది.




## రష్యా అధ్యక్షుడుగా పుతిన్

మొదటిపేజీ తరువాయి..

రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక ఫలితాల ప్రకారం పుతిన్‌కు రికార్డు స్థాయిలో 87.8 శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తున్నది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. దీంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. మార్చి 15న ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ మూడు రోజుల పాటు జరిగి 17న ముగిశాయి. 1999 నుంచి దేశ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు అదే పదవిలో ఉండనున్నారు. దీంతో రష్యాలో ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో పుతిన్‌తో కలిపి నలుగురు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే ప్రధాన ప్రత్యర్థి అయిన నావల్నీ ఎన్నికలకు ముందే చనిపోవడంతో ఆయనకు అసలు పోటీయే లేకుండా పోయింది.మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు దాదాపు 88శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తోంది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. అసమ్మతి గళాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూ 24 ఏళ్ల పాలనను మరో ఆరేళ్ల కొనసాగింపజేసుకోవాలని పుతిన్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. చివరిరోజు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, పుతిన్ విధానాలను వ్యతిరేకిస్తున్నవారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి సంఘీభావం ప్రకటించాలని దివంగత విపక్ష నేత నావల్నీ మద్దతుదారులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో దౌర్జన్యకాండ చోటుచేసుకుంది. కొన్నిచోట్ల బ్యాలెట్ పెట్టెల్లోకి ఇంకు, ఆకుపచ్చ రంగు యాంటీసెప్టిక్ ద్రావణాలను పోసేశారు. 16 నగరాల్లో 65 మంది నేతలు అరెస్టయ్యారు. బలమైన ప్రత్యర్థులు గానీ, బహిరంగంగా విమర్శించేవారు గానీ లేని కఠినమైన వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. చివరిరోజు ఓటర్ల వెల్లువకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను నావల్నీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. బెర్లిన్, పారిస్, మిలన్ తదితర నగరాల్లో ఉన్న రష్యా దౌత్య కార్యాలయాల్లో పెద్దఎత్తున ఓటర్ల సందడి కనిపించింది. మరోవైపు- ఉక్రెయిన్ నుంచి రష్యాపైకి డ్రోన్లు వెల్లువెత్తాయి.ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోకే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈనేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగారు. పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటినుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు. న్యాయశాస్త్రం పూర్తిచేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కేజీబీలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్‌బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధాన మంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 ఏళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు 2004లో రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజాగా 2024 ఎన్నికల్లో గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు. ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 ఏళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29ఏళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 ఏళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

## 21లోగా వివరాలు సమర్పించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..



అన్ని వివరాలను ఇవ్వాలని ఎస్బీఐని ఆదేశించింది. ఏ పార్టీకి ఎవరు ఎంత ఇచ్చారో తెలియజేసే నంబర్లతోపాటు అన్ని వివరాలను ఎన్నికల సంఘానికి ఇచ్చి తీరాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అన్ని వివరాలను సమర్పించామని పేర్కొంటూ 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్బీఐని ఆదేశించింది. ఎస్బీఐ ఇచ్చిన వివరాలను వెంటనే తమ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## రెండాకుల గుర్తుపై వివాదం

### పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టులో చుక్కెదురు

చెన్నై,మార్చి18:
అన్నాడీఎంకే బహిష్కృత నేత ఓ.పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టులో సోమవారంనాడు చుక్కెదురైంది. అన్నాడీఎంకే అధికారిక లెటర్‌హెడ్, రెండాకుల గుర్తు, పార్టీ జెండాను ఆయన వినియోగించుకోరాదని కోర్టు తీర్పునిచ్చింది. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి వేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎన్.సతీష్‌కుమార్ ఈ ఆదేశాలు జారీ చేశారు. అన్నాడీఎంకే లెటర్‌హెడ్, గుర్తు, జెండా ఉపయోగించకుండా ఓపీఎస్‌ను నిలువరించాలని పళనిస్వామి గతంలో పిటిషన్ వేశారు.
దీనిపై 2003 నవంబర్ 7న జస్టిస్ సతీష్ కుమార్ తాత్కాలిక ఆదేశాలిస్తూ, ఓపీఎస్ వీటిని ఉపయోగించుకోరాదన్నారు. ఓపీఎస్ తిరిగి మూడు అప్పీల్స్ చేయగా, న్యాయమూర్తులు ఆర్.మహదేవన్, మొహమ్మద్ షఫీక్‌తో కూడిన ధర్మాసనం ఆ అప్పీల్స్‌ను తోసిపుచ్చింది. అయితే, ఈ ఉత్తర్వును వెకేట్ చేయాలని కోరుతూ అవసరమైన అప్లికేషన్లతో సింగిల్ జడ్జిని ఆయన ఆశ్రయించేందుకు ధర్మాసనం అనుమతించింది. దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ సతీష్‌కుమార్ తాజా ఆదేశాలు ఇచ్చారు. అన్నాడీఎంకే లెటర్‌హెడ్, రెండాకుల గుర్తు, పార్టీ జెండాకు దూరంగా ఉండాలంటూ తీర్పునిచ్చారు. పార్టీపై పట్టు కోసం పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య తలెత్తిన విభేదాలతో 2022 జూలైలో జరిగిన అన్నాడీఎంకే జనరల్ కౌన్సిల్ సమావేశం పన్నీర్ సెల్వంపై బహిష్కరణ వేటు వేసింది. ఆ తర్వాత అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పదవికి పళనిస్వామి ఎన్నికయ్యారు.

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి ఒకరు చొప్పున 2,676 చీఫ్ సూపరిటెండెంట్‌లను నియమించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 30000 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను అధికారులు మానిటర్ చేయనున్నారు. మాస్ కాపీ చేసిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులు సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది. పరీక్ష కేంద్రాల చుట్టూ నో మొబైల్ జోన్ ఏర్పాటు చేశారు.

**CHANGE OF NAME**

I, YOGITHA W/O SURUKUNTI SUDHAKAR REDDY (Old name) born on 05-06-1980 at Adilabad hereby changing my name and henceforth in future I would be known as SURUKUNTI YOGITHA REDDY W/O SURUKUNTI SUDHAKAR REDDY (New Name) R/o H.No. 7-7-51/9/7, F/No 205-B, Srinivasa majestic, Vidyanagar, Adilabad-504001, Telangana.

DECLARANT
SURUKUNTI YOGITHA REDDY
W/O SURUKUNTI SUDHAKAR REDDY
Place: Adilabad
Date : 18-03-2024

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన సీఐ



**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**
మందమర్రి పట్టణం సింగరేణి హై స్కూల్, మోడల్ స్కూల్, కార్మెల్ హై స్కూల్ లలో సోమవారం నిర్వహించిన 10వ తరగతి పరీక్షా కేంద్రాలను మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా




కేంద్రాల్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట మందమర్రి ఎస్సై ఎస్. రాజశేఖర్ ఉన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు



**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**
మందమర్రి ఏరియా సిఈఆర్ క్లబ్ లో ఎన్ సీ డబ్లు ఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కు 45 క్వాటర్స్ ప్రకటించగా 45 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు, సీనియార్టీ ప్రకారం క్వార్టర్స్ కేటాయించడం పారదర్శకంగా జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి , డివైజిఎం ఐఈడి రాజన్న, డివైపిఎం మైత్రేబందు, పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, ఎస్పిసి సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**
మందమర్రి మండలం చిర్రకుంట గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా ఎన్టీఆర్ నగర్ కు చెందిన వారణాసి లక్ష్మణ్ (23) అనే వ్యక్తి గూడ్స్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేయడంతో 3.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. లక్ష్మణ్ మందమర్రి మండలం చిర్రకుంట, శంకర్ పల్లి, మామిడిగట్టు పరిసర ప్రాంతాల నుండి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి లక్ష్మణ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు మృతి

**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**



2024 మార్చి 16న అధికారులకు రక్షణకు సంబంధించిన నిర్లక్ష్య వైఖరి మూలంగా కాసిపేట 2 గని కార్మికుడు కర్రే రాజు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి అన్నారు. సోమవారం గనిపై జరిగిన చర్చల్లో ఆయన మాట్లాడారు. కర్రే రాజును పని నిమిత్తం ఏరియా స్టోర్స్‌కు పంపడం జరిగిందని అక్కడ డబ్ల్యూ స్టాప్ రేకులను లోడ్ చేసే సమయంలో దానికి కట్టుకట్టిన తాడు తెగిపోవడం వలన కార్మికుడు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని ఇది పూర్తిగా రక్షణ పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిని సూచిస్తుందని అన్నారు. చనిపోయిన రోజు ఆస్పత్రి ఎదుట మృతుని భార్యకు సూటబుల్ క్లర్క్ జాబు ఇవ్వాలని పట్టు పట్టడం తో స్థానిక ఎమ్మెల్యే వినోద్ సింగరేణి సీఎండి ఎన్. బల రామ్‌కు ఫోన్ చేస్తే ఆయన ఒప్పుకున్నారని చెప్పడంతో ధర్నా విరమించడం జరిగిందని అదే విధంగా ఇప్పించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. అదేవిధంగా సోమ వారం ఉదయం షిఫ్టులో కార్మికులు మస్టర్ పడకుండా రక్షణ ఉల్లంఘన చర్యల పైన ఉన్న అసంతృప్తితో ఆగడం జరిగింది. గనిలో సేఫ్టీ ని పట్టించుకోవాల్సిన సేఫ్టీ ఆఫీసర్ కార్మికులను దుర్భాషలాడడం, పని ఒత్తిడి పెంచుతున్నారని సరైన రక్షణ పరికరాలను సైతం సమయానికి ఇవ్వడం లేదని అతనిని ట్రాన్స్ఫర్ చేయాలని కార్మికులం దరూ తిరుగు బాటు చేయడం జరిగింది. ఇంజనీరింగ్ సెక్షన్ లో టెండాల్ కార్మికులు తక్కువగా ఉన్నారని వారిని రిక్రూట్మెంట్ చేయాలని, గతంలోనే అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకు వచ్చిన పట్టించుకోవడం లేదని అధికారులు కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఈ విషయంపై ఉన్నతాధికారులైన ఏజెంట్, జిఎం లు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కార్మికుల ందరూ తెలపడం జరిగింది. అనంతరం సిఐటియు ఏఐటియుసి ఐఎన్టీ యూసీ ల ఆధ్వర్యంలో పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకు రావడం జరిగింది. దానితోపాటే చనిపోయిన మృతుని కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్, మృతుని కుటుంబానికి ఉద్యోగం కల్పించడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అలాగే సేఫ్టీ ఆఫీసర్ విషయంలో సైతం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## రామగిరి ఆశ్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ మార్చి 18 (ప్రజాజ్యోతి ):**
సోమవారం మండల కేంద్రంలోని (గాయత్రి నగర్) లక్కంపూర్ గ్రామంలో ఉన్న రామగిరి మహారాజ్ ఆశ్రమాన్ని భక్తుల కోరిక మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించి తన మొక్కులను తీర్చుకున్నారు, అనంతరం భక్తులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు, ఆశ్రమంలో రామ మందిర నిర్మాణం అనుమతులను ఇప్పించి త్వరగా నిర్మాణం చేయాలని భక్తులు కోరారు, ఆశ్రమంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల గురించి చర్చించి నాకు వీలైనంత మేరకు ఆశ్రమ అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇవ్వడం జరిగిందని భక్తులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తేజాపూర్, కుమారి, కుప్టి, లక్కంపూర్, నేరడిగొండ,గ్రామాల భక్తులు,



స్థానిక ఎంపీపీ రాథోడ్ సాజన్, రామమందిర నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన బ్లూ కోల్ట్ సిబ్బంది

**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**



మంచిర్యాల జిల్లా మందమర్రి కోల్ బెల్ట్ నూతన రహదారి మీదుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మనోజ్ అనే యువకుడికి ఫిట్స్ వచ్చి ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు. అటువైపుగా వస్తున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది సురేందర్, గోపాల్ ఇరువురు కలిసి యువకుడికి గాయాలు కాకుండా చూసి, వాంతిని మింగకుండా ఒక పక్కకు తిప్పారు. అనంతరం 104 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎర్రటి ఎండ సమయం లో రహదారి పై పడి ఉన్న యువకుడికి సేవ చేసి మానవత్వం చాటుకు న్నారు బ్లూ కోల్ట్స్ సిబ్బంది అంటూ పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు



**నిర్మల్ మార్చ్ 18 ( ప్రజా జ్యోతి )**

సారంగాపూర్ మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం పరామర్శించారు. మండల మాజీ తొలి ఎంపీపీ హేమలత ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఆమె కుమారుడు మహేష్ రెడ్డిని, స్వర్ణ గ్రామంలో చిన్న రాజవ్వ మృతి చెందగా కూతురు రాజవ్వను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యనిచ్చారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి

**నిర్మల్ మార్చ్ 18 ( ప్రజాజ్యోతి )**



నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం పొనకల్ గ్రామంలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని శ్రీహరి రావు క్యాంపు కార్యలయం లో ఆయనను సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సంఘ భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు

**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**



బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఉదయం స్థానిక పోలీసులు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి లో బెల్టు షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు బెల్ట్ షాపులపై దాడి చేయగా మందమర్రి 1వ జోన్ కు చెందిన కొనగంటి సురేష్(63) నడుపు తున్న కిరాణా దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్న 74.91 లీటర్ల మద్యాన్ని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో పాల్గొ ని అక్రమ మద్యాన్ని సీజ్ చేయడంలో కీలక పాత్ర పోషించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్ ను, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ పనిచేస్తుంది

– జిల్లా ఎస్పి రక్షిత కే మూర్తి



**బివనపర్తి టౌన్, మార్చి 18(ప్రజా జ్యోతి):**

శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని.. బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత మూర్తి అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి పిర్యాదు దారులు హాజరై వినతులు సమర్పించారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 07 ఫిర్యాదులు రాగ,పరస్పర గొడవలు 02,భార్యాభర్తల ఫిర్యాదులు 02,భూ తగాదా ఫిర్యాదులు 03 వచ్చాయని అన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## పరిక్షలకు బయలుదేరిన విద్యార్థులకు రోడ్డు ప్రమాదం



**మానవపాడు, (ప్రజా జ్యోతి::) మార్చి 18.**
బైక్ అదుపుతప్పి ఇద్దరు విద్యార్థులు తీవ్ర గాయాలు కావడంతో నేటి నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరు కాలేకపోయారు. ఈ సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మానవపాడు మండల పరిధిలోని చిన్న పోతులపాడు గ్రామానికి చెందిన ప్రవీణ్, మధు అనే ఇద్దరు విద్యార్థులు పదో తరగతి పరీక్షకు బైక్ పై మానోపాడు లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల సెంటర్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో వారి బైక్ అదుపు తప్పింది.ఈ సంఘటనలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ముందుగా మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. దీంతో మొదటి రోజు జరిగే పరీక్షకు విద్యార్థులు హాజరు కాలేకపోయారు. పరీక్ష సెంటర్లు ఉన్న గ్రామాల వైపు బస్సులు లేకపోవడమే ప్రధాన కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు వాపోతున్నారు. దీనికి తోడు రోడ్డు మార్గం కూడా గుంతలమయంగా ఉండడంతో బైక్ అదుపుతప్పి ఈ ప్రమాదం చోటుచేసుకుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నగదు బదిలీ ద్వారా కురుమలను ఆదుకోవాలి



**మందమర్రి , మార్చి 18(ప్రజాజ్యోతి) :**
ప్రభుత్వం ద్వారా నగదు బదిలీ పథకంతో కురుమలను ఆదుకోవాలని మంచిర్యాల జిల్లా కురుమ అధ్యక్షులు గుంట శ్రీశైలం కు జిల్లా కురుమ కులస్తులు వినతిపత్రం అందజేశారు. కురుమ కులస్తులకు గత ప్రభుత్వం గొర్రెల పథకంతో పేరుతో ఆర్థికంగా వెనకబడిన కురుమల నుండి డిడిల రూపంలో రూ. 43,755 తీసుకొని కొంత మందికి గొర్రెలను ఇచ్చి, మిగిలిన వారి డబ్బులు ప్రభుత్వం దగ్గర జమ చేసుకొని గత రెండు సంవత్సరం నుండి గొర్రెల ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం ఈ విషయంలో చొరవ తీసుకొని రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గే మల్లేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న లు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమస్యను వివరించి ప్రభుత్వం ద్వారా నగదు బదిలీ పథకంతో కురుమలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కొంగొండ మధు, ఉపఅధ్యక్షుడు కోరే రంజిత్, ప్రచార కార్యదర్శి పెద్దల సత్యనారాయణ, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి చిర్రం రమేష్, గంగారాం ఉప సర్పంచ్ దుర్కి నరేష్, మండల నాయకులు దుర్కి రామన్న, సౌద కొమురయ్య, దుర్కి మహేష్, కులస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి



**నిర్మల్ మార్చ్ 18 ( ప్రజాజ్యోతి )**
నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం పొనకల్ గ్రామంలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని శ్రీహరి రావు క్యాంపు కార్యలయం లో ఆయనను సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సంఘ భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అందరూ ఎన్నికల నియమావళిని పాటించాలి



**నేరడిగొండ మార్చి 18 (ప్రజా జ్యోతి ):**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎన్నికల నియమ నిబంధనలు( మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) పరిధిలోకి వచ్చే వాటిని వాల్ రైటింగ్, ఫ్లెక్సీలను, వాల్ పోస్టర్లను తొలగించడం జరిగింది, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా స్థానిక ఎంపీడీవో రాజు వీర్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాలు ఆరేపల్లి, లింగట్ల, కొరటికల్, గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు, ప్రతి ఒక పార్టీ ఎన్నికల నిబంధనలు పాటించి ముందస్తు అనుమతులు తీసుకొని తమ ప్రచారాలను జరుపుకోవాలని పేర్కొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలి

డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు.



**నిర్మల్ మార్చ్ 18 ( ప్రజాజ్యోతి )**

నిర్మల నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో నిర్మల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామంలో ఇంటింటికి వివరించాలని సూచించారు గ్రామ, మండల, పట్టణంలోని వార్డు కమిటీలను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు..





**నిర్మల్ మార్చ్ 18 ( ప్రజా జ్యోతి )**

నిర్మల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నేటి నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష కొనసాగనుంది.నిమిషం నిబంధన ఎత్తివే తతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు సైతం విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించారు. జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వ పరీక్ష కేంద్రాలు: 37 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలు : 10 ఉన్నాయి. పరీక్షల నిర్వహణ కోసం 493 మంది సిబ్బంది నియమించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్ల మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. మొదటి రోజు ప్రథమ భాష పరీక్ష కు 8923 మందికి గాను 8903 మంది హాజరు అయినారని, 20 మంది గైర్హాజరు అయినారని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ రోజు పలు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేశారు.

# కాశి నగర్ నుంచి బీజేపీలో చేరిన యువకులు



వనపర్తి ప్రతినిధి, మార్చి 18(ప్రజా జ్యోతి):

మాజీ సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో కాసిం నగర్ గ్రామ వార్డు మెంబ ర్ నాగరాజు మరియు యువ నాయకుడు శివ ఆధ్వర్యంలో పలువురు యువకులు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనపట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున యువకులు బిజెపి పార్టీలో చేరడం జరుగుతుందని, మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయం ఖాయమైందని,ఈ పర్యాయం 400 సీట్లు దాటడమే బిజెపి లక్ష్యమని జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాల్లో చారిత్రాత్మకంగా భారతీ య జనతా పార్టీకి 400 పైచిలుకు రావడం ఖాయమన్నారు. మూడవ సారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో నాగరాజు, హరికృష్ణ, వెం కటేష్, గుండెమోని శివ, సత్యం, ఎం వెంకటేష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధి కారి భాశెట్టి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి%డ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు?? అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీనివాసులు గౌడ్ మండల అధ్య క్షులు సంద వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బీచుపల్లి నాయుడు ఎద్దుల అశోక్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి చేరిక ప్రతిపక్షాల కుట్ర డికె అరుణమ్మ

మహబూబ్ నగర్ మార్చి 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )




మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీలోకి చేరుతున్నారని చెప్పడం ప్రతిపక్షాల కుట్రేనని బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డీకే అరుణ అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేపటి నుంచి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పార్ల మెంట్ పార్టీ కార్యాలయం నుంచి బిజెపి ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని ఆమె తెలిపారు. వరుసగా పార్టీ చేరికలు మొదలయ్యాయని మొన్న నాగర్ కర్నూల్ జిల్లాలో మోడీ సభ భారీ ఎత్తున సక్సెస్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొని బిజెపి పై మాట్లాడిన తీరు ప్రజలు గుర్తిం చాలని ఆమె అన్నారు. చాలామంది మహబూబ్ నగర్ ముఖ్య నాయకులు పార్టీ వీడటానికి జితేందర్ రెడ్డే కారణమని ఆమె అన్నారు. గతంలో పార్టీ విడను అని మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అవి ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజ రెడ్డి, పి.శీనీవాస్ రెడ్డి,కృష్ణ వర్ధన్ రెడ్డి, అంజయ్య, రాజేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఓటర్లకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు ఉండాలి

**-అదనపు కలెక్టర్ యం.నగేష్**

వనపర్తి ప్రతినిధి, మార్చి 18(ప్రజాజ్యోతి ):

ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఓటర్లకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు ఉండాలని అదనపు కలెక్టర్ యం.నగేష్ సూచించారు.పార్లమెంట్ ఎన్నిక లను దృష్టిలో ఉంచుకొని సోమవారం ఉదయం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలోని 262, 263, 264, 267 పోలింగ్ కేంద్రాలను సందర్శిం చారు.పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో విద్యుత్ సౌకర్యం, తాగు నీరు, మరుగుదొడ్లు, పరిశు భ్రత తో పాటు పోలింగ్ రోజున నీడ కొరకు షామియానా వేయించే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.దివ్యాంగులకు ర్యాంప్ బాగుం డాలని, పోలింగ్ రోజున అవసరం మేరకు చక్రాల కుర్చీలు, వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరుగుచున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని



పరిశీలించారు.తహశీల్దార్ యాదగిరి, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి ప్రతినిధి, మార్చి 18(ప్రజాజ్యోతి ) :



పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిం చాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిం చిన మౌలిక వసతులను పరిశీ లించారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యా రని సూపరింటెండెంట్ ఉమాదేవి ని అడిగి తెలుసుకున్నారు.

# ఎన్నికలు నైతికంగా జరిగే విధంగా తమ వంతు సహకారం అందించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**

వనపర్తి ప్రతినిధి, మార్చి 18(ప్రజా జ్యోతి)




వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అను గుణంగా ఎన్నికలు నైతికంగా జరిగే విధంగా తమ వం తు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ రాజకీయ పార్టీలను సూచిం చారు .మార్చి, 16వ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేప థ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హా ల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి అవగాహన సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెం ట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు ఎన్నికల్లో చేయాల్సినవి, చేయకూడనివి ఏమిటి అనేదానిపై ప్రతిని ధులకు అవగాహన కల్పించారు. కొత్తగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టరాదని, ప్రచార కాన్వాయ్ లో 10 కార్లకంటే ఎక్కువ పెట్టడానికి వీలు లేదన్నారు. ప్రచారానికి సంబంధించి అన్ని అనుమతులు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని, మీడియాలో ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరి కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూ చించారు. స్టార్ క్యాంపెనర్లు వచ్చిన పుడు నిబంధనలు ఏ విధంగా ఉంటాయో వివరిం చారు. ప్రచారానికి సంబంధించి వాడే వాహనాలు, టోపీ లు, బ్యానర్లు, కర పత్రాలు, ఫ్లెక్సీ లు, భోజనాలు ప్రతి దానికి రెట్ చార్ట్ ప్రకారం ఖర్చులు లెక్కించి పార్టీ, అభ్యర్థి ఎన్నికల ఖర్చు లో జమ చేయడం జరుగుతుం దన్నారు.పార్ల మెంట్ అభ్యర్థి గరిష్టంగా 95 లక్షల వరకు ప్రచారానికి ఖర్చు చేసుకోవచ్చని తెలియజేశారు.లిక్కర్, డబ్బు పంపిణీ, ప్రలోభాలు వంటివి ఏ స్థాయిలో జరిగిన డేగ కండ్లతో పసుగట్టడానికి మా బృందాలు సిద్ధంగా ఉన్నాయి కాబట్టి అలాంటి పనులు చేయవద్దని తెలియ జేశారు. కలెక్టరేట్ లో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేసి ఎన్నికల ప్రచారం, నిర్వహణ పై నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్, 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే యువత ఓటరు జాబితాలో ఒరు నమోదు చేసుకోవడానికి 29 ఏప్రిల్,2024 వరకు ఆకాశం ఉందని తెలిపారు.85 సంవత్సరాల వయస్సు నిండిన సీనియర్ సిటిజన్లు, డివ్యాంగులు అందరికీ ఫారం 12డి ఇవ్వడం జరుగుతుందని వీరిలో ఎవరైనా తన ఇంటి నుంచే ఓటు వేయాలని అనుకునేవారు పూరించిన ఫారం 12 డి నీ ఏప్రిల్ 22వ తేదీ లోపల ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు.అదేవిధంగా అత్యవసర సేవలు అందించే డాక్టర్లు, సైనికులకు సైతం ఫారం 12డి ఇచ్చి వారికి ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతు న్నదని తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, పోలీస్ లకు పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 296 , 11ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వనపర్తి జిల్లా మొత్తం లో 563 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల ఫిర్యాదు చేయడానికి సి విజిల్ యాప్ అందుబాటులో ఉందని,ప్రజలు ఎన్నికల ప్రక్రియ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో పరిష్క రించడం జరుగుతుందన్నారు.ఓటర్లు అందరికీ ఓటరు స్లీప్ లు ఇవ్వడం జరుగుతుందనీ వారి ఒరుకు సంబ ంధిన సమాచారం తెలుసుకోవాలనుకుంటే ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. అదేవి ధంగా దివ్యాంగులు, వయో వృద్ధులు పోలింగ్ కేంద్రం లో వారికి ఏమైనా సేవలు కావాలనుకుంటే ముందుగానే సక్షం యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియ జేశారు.ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నైతికం గా జరిగే విధంగా తమ వంతు కృషి చేయాలని రాజకీ య పార్టీ ప్రతినిధులను కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, వివిధ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్. నుండి జమిల్, బి.జే.పి నుండి డి. ప్రవీణ్, బి. కుమార స్వామి, కాంగ్రెస్ నుండి వేణాచారి, సి.పి.యం నుండి యం.పరమేశ్వర చారి, టి.డి.పి నుండి కే. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన బీఆర్ఎస్ నాయకుడు చిర్రా శేఖర్ రెడ్డి




మిడ్జిల్ మార్చి 18 ( ప్రజా జ్యోతిబ్యూరో )

మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెలుగోముల గ్రామానికి చెందిన చిర్ర శేఖర్ రెడ్డి సోమవారం డీకే అరుణ సమక్షంలో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో తాను బిజెపి పార్టీని వేడి బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగిందని ఇటీవల జరిగిన ఎన్నికల నేపథ్యంలో కొంతమంది నాయకుల తీరు నచ్చక బిజెపి పార్టీలోకి వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

# బ్యాంక్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**

వనపర్తి ప్రతినిధి, మార్చి18 (ప్రజా జ్యోతి):



ఎన్నికల్లో ధన ప్రభావాన్ని, ప్రలోభాన్ని నిలువరించేం దుకు బ్యాంక్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమా వళికి అనుగుణంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశిం చారు. సోమవా రం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లాలోని బ్యాంకర్లతో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రభావం లేకుండా పారదర్శకంగా నైతికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ప్రత్యేక నిబంధనలను పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బ్యాంకర్లు తమ బ్యాంకు ద్వారా జరిగే లావాదేవీల పై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు అధికారులు ఎక్కువ నగదు తరలింపు చేసేటప్పుడు జాగ్రత్తగా వివరాలు ఆన్లైన్ లో సమర్పించి క్యూఆర్ కోడ్ ద్వారా జరపాలని చెప్పారు.త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఏవైనా బ్యాంకు ఖాతాల ద్వారా అనుమానాస్పద, అధిక మొత్తంలో జరిగే లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.నేరుగా నగదును పంపిణీ చేసేందుకు అవకాశాలు తక్కువ ఉన్న నేపథ్యం లో, వ్యక్తులు ఎన్నికల కోసం ఆన్లైన్ ద్వారా నగదు బదిలీ చేసే అవకాశం ఉంది కాబట్టి, బ్యాంకర్లు ఆన్లైన్ లావాదేవీల పైన నిఘా పెట్టాలని చెప్పారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తదుపరి అభ్యర్థులు, వారి సంబంధీకులు లేదా రాజకీయ పార్టీల బ్యాంకు అకౌంట్ల నుంచి అధిక మొత్తంలో జరిపే లావా దేవీల వివరాలను కూడా అందజేయాల్సి ఉంటుందన్నారు.ఈఎస్ఎంఎస్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు .ఎన్నికల ఖర్చుల నిర్వహణ కోసం పార్టీలకు లేదా అభ్యర్థులకు ప్రత్యేక ఖాతాలు ఓపెన్ చేయాలని సూచిం చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదన పు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డాకుల మండలంలో బిజెపి పదవులకు రాజీనామా

దేవరకద్ర, మార్చి 18, (ప్రజాజ్యోతి)

అడ్డాకుల మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు సోమవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీకి సేవలు చేసి సొంత డబ్బులతో మండలంలో క్యాడర్ పెంచుకున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి అడ్డాకుల మండలంలో పార్టీని ఒక తాటిపైకి మమ్మల్ని సంప్రదించకుండానే ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ మహబూబ్నగర్ పార్ల మెంట్ అభ్యర్థి అయిన డీకే అరుణ అడ్డాకుల మండల నాయకులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల నాయకులకు సమా చారం ఇవ్వకుండా దేవరకద్ర నాయకులు వచ్చి ప్రచారం చేయడం ఏమి టని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీకి మండలంలో మంచి గుర్తిం పు తీసుకురావడమే కాకుండా విద్యార్థులను, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సమన్వయంతో పని చేశామని వివరించారు. అసెంబ్లీ, పార్లమెంటు, అభ్యర్థులు గుర్తించని పదవులు మాకెందుకని రాజీనామా చేస్తున్నట్లు వారు వివరించారు. పదవులకు మాత్రమే రాజీనామా చేశా మని, పార్టీకి కాదని, బ్రతికున్నంత వరకు భారతీయ జనతా పార్టీలో కొనసాగుతామని పేర్కొన్నారు. పదవులకు రాజీనామా చేసిన వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్, బిజెపి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి సూర్యనారాయణ, అడ్డాకుల మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గంగూలి ఉన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఓటరు తప్పక పాటించాలి

**జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 18 :

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని,ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ కోరారు.సోమవారం ఆయన తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నాగూర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వివరిస్తూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈనెల 16న షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు.రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు "సువిదా" పోర్టల్ ద్వారా అనుమతులు పొందవచ్చని తెలిపారు.పత్రికలలో ప్రకటనల కోసం ఎం.సి. ఎం.సి.ద్వారా అనుమతులు పొందాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి



అతిక్రమణలపై "సి" విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని,ఫిర్యాదు చేసిన 100 నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కమల వికాసమే మోడీ ధ్యేయం

* పార్లమెంట్ ప్రభారీ వెంకట్ నారాయణ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి 17(ప్రజాజ్యోతి ):** భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు ప్రబారి నూకల వెంకట్ నారాయణరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కమల వికాసమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అభ్యర్థి గెలుపు కోసం ప్రతి బూతు లో ప్రతి ఇంటి వరకు ప్రచారం నిర్వహించాలనిఅన్నారు.పన్నా ప్రముఖులను వెంటనే నియమించాలని కార్యకర్తలకు సూచించారు అలాగే ఈరోజు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలిస్తే మనకు అధిక నిధులు వస్తాయని దాని ద్వారా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందనిఅన్నారు. దేశంలో నరేంద్ర మోడీ 400 సీట్ల కంటే ఎక్కువ సీట్లతో గెలిచి మూడో సారి ప్రధానమంత్రి అవుతారని భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలబెడతారని ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు అసెంబ్లీ ప్రబారి చింతలపూడి భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ సింగారపు సతీష్ దేవేందర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు రాచకొండ కొమురయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవపెద్ది శశివార్ధనరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ధార ఇందు భారతి అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ తోట సంపత్ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకట చారి చిట్టిమల్ల శ్రీను ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగమణి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి మారగని రాజు గౌడ్ గుండెబోయిన మల్లేష్ పంజాల దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరవెల్లి మల్లన్నకు మొక్కలు సమర్పించిన

* బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు



**మహబూబాబాద్జిల్లా ప్రతినిధి మార్చి17,( ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు కమలానగర్ లయన్స్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత, దంపతులు కొమరవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానం సన్నిధానంలో ఆదివారం గంగరేగి చెట్టు క్రింద బొడ్డుపల్లి కుటుంబం ఇలవేల్పు అయిన కొమరవెల్లి మల్లన్నకు కళ్యాణ చిన్న పట్నం వేయించి ఒడిబియ్యం మొక్కులు సమర్పించుకున్న బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు బొడ్డుపల్లి కొమరమ్మ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ కొమరవెల్లి మల్లన్నకు మొక్కుకున్నారు అనంతరం ఆలయ పూజారి మల్లిఖార్జున స్వామి తీర్థ ప్రసాదాలు ఇచ్చి పట్టుశాలువాలతో సత్కరించారు. మొక్కలు చెల్లించుకున్న వారిలో కొల్లూరి పద్మ, చరణ్ తేజ లక్ష్మి దంపతులు, బొడ్డుపల్లి వెంకట లక్ష్మి, బొడ్డుపల్లి సునీత రమేష్, బొడ్డుపల్లి ధీరజ్ సుహాస్, మెహర్ సుహాస్, కృతి సుహాని, హారీక్ సుహాస్ తధితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగింత

ఎస్సై భవాని సేన్



**కాళేశ్వరం మార్చ్ 17(ప్రజా జ్యోతి) :** కాళేశ్వరం దైవ దర్శనానికి మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట కు సంబంధించిన కుటుంబం కాళేశ్వరం రాగా వారి కుటుంబ సభ్యులలో మతిస్థిమితం లేని వృద్ధుడు వయస్సు 72 అను వ్యక్తి తప్పిపోగా కుటుంబ సభ్యులు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ను కలిసి తప్పిపోయిన వ్యక్తి ని గూర్చి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి ఎస్సై వృద్ధుని కోసం గాలించి వెతికి పట్టుకున్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు అనంతరం ఎస్సై భవాని సేన్ కు వారి కుటుంబం ఎల్లవేళలా కృతజ్ఞతులమై ఉంటామని తెలిపారు.

## రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఐత ప్రకాష్‌రెడ్డి



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 17:** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా భూపాలపల్లి జిల్లాకు చెందిన, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు అయి న అయిత ప్రకాష్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ విషయం తెలి సిన వెంటనే జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతో షాన్ని వ్యక్తపరుస్తూ, ఐత ప్రకాష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది. ఈ సందర్భంగా అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నా యొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ మరియు మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు కి ,భూపాలపల్లి శాసనసభ్యులు గంగ సత్యనారాయణ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జ్ఞాపకశక్తి ఛాన్స్ కాదు.. ఛాయిస్ మాత్రమే

* బేసిక్ మెమొరీ ట్రైనర్ వజ్రం నాగేశ్వరరావు
* ఇది వరం కాదు, పూర్వజన్మ సుకృతం అంతకన్నా కాదు
* పరీక్షలు ప్రగతికి సోపానాలు
* ఆసక్తే జ్ఞాపకశక్తికి మూలం
* జ్ఞాపకశక్తి ఒకటే.. తర్ఫీదు తేడా



**గార్ల,మార్చి17(ప్రజా జ్యోతి):** గార్ల.. ఆసక్తి,సాధన,తర్ఫీదు, పునచ్చరణ ద్వారా సమకూరే జ్ఞాపకశక్తి వరం కాదని, కేవలం ఛాయిస్ లాంటిదని బేసిక్ మెమొరీ ట్రైనర్ వజ్రం నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఉన్నత స్థాయికి దోహదం చేసే పండువ లాంటి పరీక్షలు ప్రగతికి సోపానాలన్నారు. చదివినది, విన్నది, చూసినది, అనుభవించినది, ఏదైనా సరే మళ్లీ తిరిగి గుర్తుకు తెచ్చుకోవడ్డానికి వీల్లుగా మెదడులో (మస్తిష్కం) పదిల పరుచుకునే శక్తినే జ్ఞాపకశక్తి అంటారన్నారు. నెగిటివ్ ఫిలింలో ఫోటో దాగి ఉన్నట్లే, జ్ఞాపక శక్తి లేదు అనుకోవటం తమ శక్తిని తామే తక్కువ అంచనా వేసుకోవడం మాత్రమే అన్నారు. గత అనుభవాలను స్మృతి పదంలో ఉంచుకోవడం ద్వారా వారి అభ్యసన సామర్థ్యం పెరుగుతుంది. 1,రీడ్.. అవగాహనతో అర్థవంతంగా చదవటం, 2 రిమెంబర్.. జ్ఞాపకం ఉంచుకొనుట, 3 రికాల్.. పునఃశ్చరణ ద్వారానే జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయి, 4 రీ- ప్రొడ్యూస్.. తిరిగి పరీక్షలో వ్రాయటం. అభ్యాసన పద్ధతులను వినియోగించుకోవాలన్నారు.విషయము విషయ అవగాహన విశ్లేషణతో అర్థమైతేనే గుర్తుండి పోతుందని, అలాగే జ్ఞాపకశక్తి నేర్చుకోవటం అనే కార్యక్రమానికి ప్రాతిపదికగా నిలుస్తుంది. ఎరికిన్ సన్, ఛేజ్, శాస్త్రవేత్తలు అభిప్రాయం మేరకు పామరుల నుంచి పండితుల వరకు జ్ఞాపకశక్తి ఒక్కటేనని, పూర్వజన్మ సుకృతం కాదని వరం అంతకన్నా కాదని, కేవలం ప్రాక్టీస్ (తర్ఫీదు) ద్వారానే సంక్రమిస్తుందన్నారు. ఎవరికి సూపర్ క్వాలిటీ అంటూ ప్రత్యేకతలు ఉండవని శాస్త్రవేత్తల అభిప్రాయాలను గుర్తు చేశారు. నా ఖర్మని, దురదృష్టమని, నా తలరాత, నా విధిరాత, నా మతిమరుపు అంతే, నా గతి ఇంతే, చదివింది గుర్తుండదని, నాకు జ్ఞాపక శక్తి తక్కువని, తనలో తాను బలహీనతలు సృష్టించుకోద్దని, అర్థం లేని భయాలు వద్దని, న్యూనత భావాలనుకు లోను కాకూడదన్నారు. నేను బాగా చదవగలను, చదివింది పరీక్షలో రాయగలను, నేను అనుకున్న జిపిఏ సాధించగలనని విద్యార్థులు పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు.చదువులో చేతిరాత సైతం ఒక ముఖ్యమైన భాగమని గ్రాహం అధ్యయనం స్పష్టం చేసిందన్నారు. ప్రశ్నకు సూటిగా రాసే విషయం ప్రధానమని, ప్రశ్నపత్రం చదివాక బాగా రాయగలను అనుకునే ప్రశ్నలకు సెక్షన్ నెంబర్, ప్రశ్న సంఖ్య రాసి చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలని, తదుపరి మిగతా వాటిని రాయాలని వజ్రం నాగేశ్వరరావు సూచించారు.

## నిత్యం ప్రమాదపు అంచున ప్రయాణం

* విష సర్పాలకు నిలయం గా గార్ల రైల్వే అండర్ బ్రిడ్జి
* నిత్యం బురదమయం గా అండర్ బ్రిడ్జి
* రాత్రి సమయం లో మందు బాబులకు అడ్డా ఈ అండర్ బ్రిడ్జి



**గార్ల,మార్చి17(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్‌జిల్లా, గార్ల మండలంలోని ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గతంలో ఈ అండర్ బ్రిడ్జి నుండి పది ఊరులకి రాకపోకలు సాగిస్తున్నారు.కానీ ఈ అండర్ బ్రిడ్జి నుండి ప్రయాణం చేసిన వారి లో సగం మంది క్రిందపడి ఆసుపత్రి పాలు అయిన ఉన్నవారే ఎక్కువ ! ఈ అండర్ బ్రిడ్జి నిత్యం నీళ్లతో బురద తో నిండి ఉంటుంది నిత్యం దీని నుండి ప్రయాణించిన ఎంత ఖరీదు గల్ల వాహనం అయిన సాక్షికంగా దెబ్బతిన్న వాహనాలు చాలానే ఉన్నాయి. ఇంత వ్యయం చేసి నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి ఇలా అసౌకర్యం గా మారడం అనేది వర్షాకాలం లో అయితే ఈ అండర్ బ్రిడ్జ్ ప్రాంగణంలో నిత్యం మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచి ఉండటంతో ప్రజలు ప్రమాదపు అంచున ప్రయాణం చేస్తున్నారు. పిల్లా పాపలతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి అవస్థలు తప్పడం లేదు.మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుండి అనేకమంది ప్రయాణికులు, బాటసారులు వివిధ పనుల కోసం వచ్చి వెళుతుంటారు. వివిధ రకాల వాహనాలు ఈ అండర్ బ్రిడ్జి కింది నుండి వెళ్తుంటాయి. చినుకు పడితే చాలు వివిధ కాలువల ద్వారా, ఇండ్ల ద్వారా ఈ అండర్ బ్రిడ్జిలోకి నీరు చేరి దుర్గంధాన్ని వెదజల్లుతూ అధ్వాన్నంగా తయారైంది. ఈ బ్రిడ్జ్ నిర్మించిన నాటి నుండి నేటి వరకు మురికి నీటి లోనే బాటసారులు ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి. నిత్యం నీళ్ల తాకిడి ఉండటంతో ఈ అండర్ బ్రిడ్జి రోడ్డంతా గుంతలుగా ఏర్పడింది. దీనిగుండా ప్రయాణం చేసిన వాహనాలు, ప్రయాణికులు ప్రమాద బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కనీసం వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రి వేళల్లో అయితే ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును చూసి స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత రైల్వే అధికారులకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నిసార్లు వినతులు సమర్పించిన ఇదిగో పులి,అదిగో తోక అన్నచందంగా మండల వాసులను ఊరిస్తూనే ఉన్నారు. కాబట్టి ఈ సమస్య జఠిలం కాకముందే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రైల్వే అండర్ బ్రిడ్జిని మరమ్మతులు చేయించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.


## మరిపెడ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ



**మరిపెడ, మార్చి17(ప్రజా జ్యోతి):** ఏకగ్రీవంగా మరిపెడ మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా ఆకుల హరికృష్ణను ఎన్నుకున్నారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు వైవి రావు అధ్యక్షతన ఎన్నుకున్నారని ఒక పర్యటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల హరికృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు బిజెపి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి నాకు ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం అన్ని విధాల కష్టపడి పార్టీ బాగోగులు చూసుకుంటూ పార్టీని నమ్ముకుని ఉన్నానని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొంటు పార్టీ సేవలో పాలుపంచు నందున నాకు ఈ అవకాశం వచ్చిందని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం మండలం నాయకత్వం నన్ను గుర్తించి మండల అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాబోయే సర్పంచి ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ ముందుకు కొనసాగాలని అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎంపీ గా సీతారాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులు వైవి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మోసంగి మురళి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అంబెడ్కర్ జయంతి విజయవంతం చెయాలి

* పూలే,అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు పంపిణీ
* అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్



**భూపాల్ పల్లి టౌన్, ప్రజాజ్యోతి, మార్చి 17:** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 133వ జయంతి పురస్కరించుకుని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబెడ్కర్ జయంతి రోజున మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే-అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో అంబెడ్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగమల్ల మాట్లాడారు మెరుగైన సమాజ నిర్మాణం కోసం,మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల మేరకు మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ, వారి జీవిత చరిత్ర గ్రంధాలు,పేద విద్యార్థులకు విద్య ఆర్థిక పరంగా ఆదుకోవడం,సామాజికంగా సేవలందించే వారిని ఘనంగా సన్మానించి,అవార్డులు ఉచితంగా అందజేయడమే. సొసైటీ లక్ష్యమన్నారు.ఈ జయంతి ఉత్సాబాల్లో సొసైటీ సభ్యులు, అంబెడ్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,అంబెడ్కర్, విద్యార్థి సంఘాలు, కుల,మత, వర్గ, తేడా లేకుండా సంబడ వర్ణం ఈ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జోనల్ కోఆరినేటర్ పీక కిరణ్,ఏప్ యు అధికారప్రతినిది లిగామల్ల వెంకట స్వామి,జిల్లా కార్యదర్శి రాంచందర్, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,కార్యదర్శి ఇందారపు రాకేష్,ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ జిల్లా నాయకుడు వనపాకల రాజయ్య, సింగరేణి ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ నాయకుడు కర్లపల్లి కిష్టస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మండల కమిటీల ఎన్నిక



**వెంకటాపురం మార్చి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం ఎస్సీ మరి గూడెం చర్చి ఆవరణలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మండల ఇన్చార్జి వావిలాల.సాంబశివరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి.శ్యాంబాబు మాదిగ,అధికార ప్రతినిధి గజ్జల.ప్రసాద్ మాదిగ హాజరై మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణంలో భాగంగా ప్రతి మాదిగ బిడ్డ పనిచేయాలని అన్నారు.నూతనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా తోకల.శివ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడిగా యాసం.మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు.మండల బాధ్యులుగా ఎన్నిక కాబడిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అధ్యక్షులు,అధికార ప్రతినిధులు మందకృష్ణ మాదిగ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నియమించబడిన తోకల.శివ మాట్లాడుతూ..నా మీద నమ్మకంతో నాకు మండల అధ్యక్షు పదవి కట్టబెట్టిన జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఎమ్మార్పీఎస్ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోకల.శివ మాదిగ,ఎంఎస్ పి మండల అధ్యక్షులు యసం.మహేష్ మాదిగ, గుగ్గిల్ల. నరేంద్ర మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు గజ్జల. ప్రశాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ఏంపెల్లి.శంకర్ మాదిగ,ఏటూర్ నాగారం సబ్ డివిజన్ ఇన్చార్జి బొచ్చు.అరవింద్ మాదిగ,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

* ఎస్సై ప్రమోద్ కుమార్

**శాయంపేట మార్చి 17 ప్రజాజ్యోతి:** ఈనెల 18 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, మరియు గర్ల్స్ హై స్కూల్ ఈ రెండు సెంటర్లో పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్ష రాసే విద్యార్థులు సెంటర్ లోపలికి వెళ్ళగానే బయట వ్యక్తులు సెంటర్ వద్ద గుంపులు గుంపులుగా ఉండకూడదని కనీసం 100 మీటర్ల దూరంలో ఉండాలని అన్నారు. ఎవరైనా 144 సెక్షన్ అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్నటువంటి జిరాక్స్ షాపులను మూసివేయాలని అన్నారు.రాత్రి సమయాల్లో ఎవరు కూడా రోడ్లపై తిరగకూడదని అత్యవసరానికి తప్ప బయటకి రావద్దని హెచ్చరించారు. ఎవరైనా అనుమానస్పదంగా రోడ్డుపై తిరిగినాచో వారిపై చట్ట పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనానికి సరైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలి లేనిచో వారి యొక్క వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది అన్నారు.

## బస్సు ప్రమాద క్షతగాత్రులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

* సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్
* ఎంజియం లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన సిపిఐ పార్టీ



**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మార్చి 17:** రెండు రోజుల క్రితం ఆర్టీసీ బస్సు మరియు డీసీఎం వాహన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్లి సిపిఐ పార్టీ బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో గాయపడిన ముగ్గురు మహిళలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. తీవ్రంగా గాయపడిన వారిలో బొల్లి సమ్మక్క, దుర్గం రాజేశ్వరి, మంతనే లావణ్య ఈ ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వెంటనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు,కలెక్టర్ మీశ్రా చొరవ చూపి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అదేవిధంగా వారికి నష్టపరిహారం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. తీవ్ర గాయాలు అయ్యి విషమంగా వున్నా ఈ ముగ్గురు మహిళలను హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్, బొడ్డు మనోజ్,వాసం రజిత మౌనిక, రాజేష్ తదితరులు పరామర్శించారు.

## నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు

**శాయంపేట మార్చి 17 ప్రజా జ్యోతి :** మండలానికి ఇటీవల నూతనంగా వచ్చినటువంటి ఎస్సై ప్రమోద్ కుమార్ ని ఆదివారం బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు, సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్,శాయంపేట మాజీసర్పంచ్ వల్పాదాసు చంద్రమౌళి, శాయంపేట మాజీ గ్రామ అధ్యక్షుడు పోడెశెట్టి గణేష్, గోవిందాపూర్ మాజీ సర్పంచ్ శ్రీను,పల్లెబోయిన సారయ్య,అడుప ప్రభాకర్,ఎండీ రాజమహ్మద్,మారేపల్లి సదానందం,ఆరికిల్ల విజయ్,బుర్ర విజయ్,కోగిల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాసం కోసం మూగజీవాలు విలవిల

-పెరుగుతున్న ఎండ తీవ్రత

-వరి పంట తగ్గడంతో.. పశువుల మేతకు కష్టకాలం

మేత కోసం మైళ్ల కొద్ది ప్రయాణం

-వలస వెళ్తున్న పశువులు,మేకల కాపర్లు



నిడమానూరు,మార్చి18(ప్రజాజ్యోతి): రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతకు గ్రామాల్లో పశుగ్రాసం కరువై మూగజీవాలు మేతకోసం వెంపర్లాడుతూ మైళ్ల కొద్ది ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు. పశువుల కాపర్లు తమ మూగజీవాలను బతికించుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో పశుగ్రాసం కొరత ఏర్పడి మేకలను తోలుకొని పక్క మండలాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. గుప్పెడంత మేత కోసం తీవ్రమైన ఎండలను సైతం లెక్క చేయకుండా కాపర్లు ఎంత దూరమైన వెళ్లడానికి సిద్ధపడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో పశుగ్రాసం కొరతతో కొంత మంది రైతులు తమ పశువులను దళారులకు అమ్ముకుంటున్నారు. దీనికి తోడు నీటి కరువు వారిని బాధిస్తూనే ఉన్నది.హొ

-జీవాలకు బురద నీరే దిక్కు..

గ్రామ శివార్లలో చెరువులు, కుంటల్లో మేకలకు, గొర్రెలకు నీటిని తాపడం కోసం కాపరులు నానా అవస్థలు పడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో జీవాలకు బురద నీటిని తాపాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎండ తీవ్రతకు మేత సరిగ్గా మేయక , పశువులు,గొర్రెలు, మేకలు అస్వస్థతకు గురవుతున్నాయని కాపరులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మేత కోసం కిలోమీటర్ల దూరం వెళ్లినా సరైన గ్రాసం దొరక్క తిరిగి వాటిని తోడ్కొని వెళ్లలేక మధ్యలోనే దళారులకు అమ్మాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరిగితే జీవాలకు పిడికెడు మేత కూడా దొరుకుతుందో లేదోనని జంకుతున్నారు. ప్రభుత్వమేహాస్టిటి వసతి ఏర్పాటుతో పాటు, పశుగ్రాసం కూడా పంపిణీ చేస్తే తాము ఈ కష్టాల కడలి నుంచి గట్టెక్కుతామని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులతో పశువులకు తీవ్ర ఇబ్బందులు తప్పేట్టు లేవని పరిస్థితుల దృష్ట్యా స్పష్టమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో బోరు బావులల్లో ఆధారంతో యాసంగి సీజన్‌లో వరి సాగు చేశారు.వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులు నీటి మట్టం తగ్గటంతో సాగుకు అనుకూలంగా వాతావరణం లేకపోవడంతో వరి సాగు తగ్గడంతో దీని ఎఫెక్ట్ పశువులకు అవసరమైన పశుగ్రాసంపై పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసం కొరతతో పల్లెల్లో పాల దిగుబడికి ఆటంకం కలగడంతో పాటు నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో గడ్డి దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. పైగా యంత్రంతో కోసిన వరి నుంచి వచ్చే గ్రాసం ఎక్కువ రోజులు నిల్వ ఉండకపోవడంతో రైతులకు గ్రాసం కొరత ఏర్పడడంతో పాటు గడ్డి ధర అమాంతం పెరుగుతోంది. ప్రస్తుతం ఒక్క గడ్డి కట్ట ధర రూ.150 పలుకుతుందంటే అతిశయోక్తికాదు. దీంతో ఈ యాసంగిలో వరి సాగు తగ్గిస్తున్న నేపథ్యంలో గ్రాసం కొరత ఏర్పడడంతో పాటు పాలు, పాల ఉత్పత్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని పలువురు నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మూగజీవాలకు అవసరమైన మేత లేక వెతలు పడుతుండగా వరి సాగు తగ్గడంతో వాస్తవానికి దేశ వ్యాప్తంగా ఉన్న నిల్వల దృష్ట్యా వరిని తగ్గించాలని ప్రభుత్వం భావించినప్పటికీ, మూగజీవాలకు అవసరమైన పశుగ్రాసంపై ప్రత్యేక చర్యలు లేకపోవడంతో ఇప్పటికే రాష్ట్రంలో పశుగ్రాసం కొరతను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణలో ఒక్క గడ్డి కట్ట ధర రూ.150 పలుకుతుంది. దీన్ని రవాణా చేసేందుకు ట్రాక్టర్‌కు రూ.10వేల నుంచి 15 వేలు వెచ్చించాల్సి వస్తోంది. మొత్తంగా ట్రాక్టర్ లోడ్ గడ్డిని కొనుగోలు చేయాలంటే సుమారు 25వేల వరకు వెచ్చించాల్సి రావడంతో భారంగా మారింది. ప్రస్తుతం వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో వరి కోతలకు 80 శాతం రైతులు యంత్రాలనే వినియోగిస్తున్నారు. దీంతో గడ్డి దిగుబడి తగ్గిపో యింది. పశువులకు అవసరమైన గ్రాసం కొరతకు ప్రత్యామ్నాయ చర్యలను తీసుకోకపోతే పశువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారనుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రాసం ధరలు మరింత పెరిగి, గ్రాసం కొరత తీవ్రమైతే పశువు లన్నింటినీ కబేళాకే విక్రయించుకోవాల్సి వస్తుం దని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

-సబ్సిడీలో గడ్డి విత్తనాలు..

పశుగ్రాసం పెంచేందుకు ప్రభుత్వం గడ్డి విత్తనాలను సబ్సిడీలో అందిస్తున్నా అది పూర్తిస్థాయిలో అమలు కావడంలేదు. కార్బోహైడ్రేట్స్‌తో పాటు మాంసకృత్తులు అధికంగా ఉండే విత్తనాలను పశు సంవర్ధక శాఖ అధికారులు పశువైద్యశాలల ద్వారా రైతులకు అందిస్తున్నారు. దీనికి సంబంధించి 2020-21లో 2,400 మెట్రిక్ టన్నులు, 2021-22లో ఇప్పటివరకు 1,500 మెట్రిక్ టన్నుల మేరకు విత్తనాలను అధికారులు రైతులకు అందించారు. ఒక ఎకరానికి 14 నుంచి 16 కేజీల విత్తనాలు అవసరం పడుతుండగా వీటి ద్వారా 8 నుంచి 12 టన్నుల గడ్డి దిగుబడి రానుంది. ఇదిలా ఉండగా పశుగ్రాసానికి అవసరమైన షెడ్లను నిర్మించేందుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నా.. కొన్ని చోట్ల మాత్రమే షెడ్లు నిర్మాణం జరగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు గొర్రెల షెడ్లు 1,011, పశువుల షెడ్లు 5,909, పౌల్ట్రి షెడ్లు 85 మాత్రమే నిర్మించారు. పలు జిల్లాల్లో గ్రాసం, షెడ్ల నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నా అవి పెండింగ్‌లో ఉంటున్నా యి. ఇప్పటికైనా పశు సంవర్ధక శాఖ అధికారులు పశుగ్రాసం పెంపుపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## లావాదేవీల కు బ్యాంకర్లు తప్పనిసరిగా ఖాతాదారులకు ఆధారాలు ఇవ్వాలి

- బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీల పై జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీకి సమాచారం అందించాలి
- ఎన్నికల సందర్భంగా నగదు తో పాటు ఆభరణాలు, వస్తువులను పంపిణీ చేసేందుకు అవకాశం ఉందని, వీటన్నింటి పై గట్టి నిఘా

నల్లగొండ మార్చి 18(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీల పై జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీకి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎన్నికల వ్యయనిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ సమావేశంలో ఆమె బ్యాంకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నగదు తో పాటు ఆభరణాలు, వస్తువులను పంపిణీ చేసేందుకు అవకాశం ఉందని, వీటన్నింటి పై గట్టి నిఘా ఉ ంటుందని తెలిపారు. ప్రత్యేకించి బ్యాంకుల ద్వారా నిర్వహించే అనుమానాస్పద లావదేవీలపై బ్యాంకర్లు దృష్టి సారించి వివరాలను



తక్షణమే పోలీస్ లేదా జిల్లాస్థాయి కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా ట్రాన్స్పోర్ట్, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, జీఎస్టి శాఖలు వారి వారి శాఖల ద్వారా నిర్వహించే విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడైనా నగదు, ఆభరణాలు వస్తువుల వంటి వాటిని పంపిణీ చేస్తున్నప్పుడు అలాంటి వాటిని స్వాధీనం చేసుకొని తక్షణమే జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీకి తెలియజేయాలని చెప్పారు. బ్యాంకుల ద్వారా జరిపే లావాదేవీలకు బ్యాంకర్లు తప్పనిసరిగా ఖాతాదారులకు ఆధారాలు ఇవ్వాలని కోరారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలతోపాటు, గూగుల్ పే, ఫోన్ పే నుండి ఎక్కువ మందికి మొత్తాన్ని పంపించినప్పుడు, అదేవిధంగా ఏదైనా షాపులకు ఎక్కువ మొత్తంలో కూపన్లవంటివి ఇవ్వడం చేసినప్పుడు వాటిపై కూడా దృష్టి సారించాలని అన్నారు. అనుమానాస్పద లావాదేవీల పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని చెప్పారు. ఎక్కడైనా నగదు, మద్యం వంటివి పంపిణీ చేస్తున్నప్పుడు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలకు ఫోన్ కాల్ వస్తే తక్షణమే స్పందించాలని కోరారు. అంతకుముందు జెడ్పి సీఈఓ, జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి జిల్లాస్థాయి లో నగదు, ఆభరణాలు సీజ చేయడం, విడుదల చేసే అంశాలపై వివరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్, అదనపు ఎస్పీ రాములు నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నాంపల్లి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని వినతి

- వర్షాలు లేక బోరు బావులు ఎండిపాయే..
- ప్రజలకు సాగు, త్రాగునీరు అందించాలి
- సీసీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజచారి



నాంపల్లి,మార్చి,18(ప్రజా జ్యోతి): డిండి ఎత్తిపోతల, నక్కలగండి ల ద్వారా నీరు అందించే దిశగా కిష్టారాయినిపల్లి,చర్లగూడెం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజచారి అన్నారు. సోమవారం నాంపల్లి మండల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయము నందు డిప్యూటీ తహసీల్దార్ ఇసాక్ కు నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మెమోరాండం సమర్పించారు.అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి రాజకీయ లబ్ది కొరకు ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని అనుమతులు పొందిన డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేయకుండా, చిత్తశుద్ధి లేకుండా కాలేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నిరుపయోగంగా మార్చారని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆయన ఆరోపించారు. వర్షాలు లేక బోరు బావులు ఎండిపోయి రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతులు సాగు చేస్తున్న వరి పంటలు వేరుశనగ, పుచ్చకాయ, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పశుగ్రాసం లేక త్రాగడానికి నీరు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ ,సహాయ కార్యదర్శులు ఊరుపాక వెంకటయ్య, నేతాళ్ళరాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, బుషిపాక యాదయ్య, లక్ష్మయ్య, ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిడమానూరులో ప్రశాంతంగా పది పరీక్షలు

నిడమనూరు,మార్చి 18 (ప్రజాజ్యోతి) ః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి.మార్చి18నుంచి ఏప్రిల్ 02వతేదీ వరకు ఉదయం 9:30 - మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సాంఘిక శాస్త్రం పరీక్షలకు ఉదయం 9:30 - మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. మిగతా రెండు పరీక్షలకు మాత్రం సమయం 1గం30నిమిషాలకు కుదింపు చేసినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి బాలునాయక్ తెలిపారు.నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాల ,ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలతో పాటు నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో కలిపి మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.అదేవిధంగా మూడు పరీక్షా కేంద్రాలల్లో విద్యార్థులు 421మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా నిడమనూరు మోడల్ స్కూల్ లో170మందికి గాను 169మంది మాత్రమే హాజరైయ్యారు.ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో60మందికి గాను 60మంది హాజరైయ్యారు.నిడమానూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 191మంది విద్యార్థులకు గాను 191మంది హాజరైయ్యారు. మూడు ఎస్ఎస్ సి పరీక్షా సెంటర్ లల్లో మొత్తం ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైయ్యారని నిడమనూరు ఎంఈఓ బాలునాయక్ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని మూడు పది పరీక్షా సెంటర్లల్లో ప్లైయింగ్ స్కాడ్ వీరయ్య పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం ప్లైయింగ్ స్కాడ్ వీరయ్య మాట్లాడుతూ ఉదయం 9:30 -మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు వరకు పరీక్షలు నిర్వహించారు.ఎస్ ఎస్ సి పరీక్షలు పర్యవేక్షణలో భాగంగా పక్కగా సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.అదేవిధంగా ఇన్విజిలేటర్ ఎవరు సెల్ ఫోన్లు తీసుకొని విధులకు హాజరు కాకూడదని ఎంఈవో లావూరి బాలునాయక్ సూచించారు.అదేవిధంగా విద్యార్థులు మాస్ కాఫీలకు పాల్పడకుండా చూడాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించాలని తెలిపారు. అదేవిధంగా మొదటి రోజు పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినవారిని కూడా అనుమతించామని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు గంటముందే చేరుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించారు.

## బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిది

నాంపల్లి,మార్చి,18(ప్రజాజ్యోతి): బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్ రావు అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారంనాడు సందర్శించి, పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. బాలల హక్కులను కాపాడే బాధ్యత కేవలం కమిషన్ పైనే కాకుండా ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్న చిన్నారులను కాపాడేందుకు జిల్లా చైల్డ్ లైన్ పనిచేస్తుందని, 1098 కి ఫోన్ చేయడం ద్వారా సత్వర న్యాయం అందుతుందన్నారు.స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగిన పిల్లలకు ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. పిల్లలు నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు.పిల్లలు ఎలాంటి దుష్ప్రభావాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు మరియు సంరక్షకులు చూడాలని సూచించారు. బాలలందరికి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులు ఉ ంటాయని తెలిపారు. విద్యార్థులందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో బాగా చదివి, ఉన్నత లక్ష్యాలతో భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశించారు. పిల్లలు కుడి చేయితో రాసి, ఎడమ చేయితో పెన్నుతో ఎందుకు రాయలేకపోతున్నారని, ఎడమ చేయితో ప్రాక్టీసు లేదు కాబట్టి రాయలేకపోతున్నారని అన్నారు. జీవితంలో ఉ న్నత శిఖరాలను అధిరోహించాలంటే పట్టుదల, కృషి ,ప్రాక్టీసీ చాలా అవసరమని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్సీఈఆర్టీ సభ్యులు డాక్టర్ సయ్యద్ మతిన్ అహ్మద్, మండల విద్యాధికారి గురువారావు, జిల్లా బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఈద భాస్కర్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉ పాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్ర్రాలను ఆకస్మికంగా తనిఖీ

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ మార్చి 18(ప్రజాజ్యోతి): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా, జిల్లా కలెక్టర్ దాసరి చందన నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సేంట్ ఆల్ఫాన్సెస్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి వెళ్లి అక్కడ పరీక్షకు కేటాయించిన విద్యార్థులు హాజరైన వారు, గైర్ హాజరైన విధ్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ కే. బాలరాజుతో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ పరీక్ష కేంద్రంలో ఏ,బి రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా, "ఏ" పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కేంద్రానికి 200 మంది విద్యార్థులను కేటాయించగా సోమవారం నాటి పరీక్షకు 199 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటిండెంట్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించవద్దని, పోలీసు చెకింగ్ జాగ్రత్తగా చేయాలని, పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత కేంద్రంలోకి వదలాలని, ఇతరులు ఎవరని పరీక్ష కేంద్రంలో అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా విద్యార్థులు పరీక్షకు ఆలస్యంగా వస్తున్నారా.....? అని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతిని అడగగా, సకాలంలోనే విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 109 పరీక్ష కేంద్రాలను



ఏర్పాటు చేయగా, అందులో 107 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, 2 ప్రైవేటు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,19302 మంది రెగ్యులర్ విద్యార్థులు, 413 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆవరణలో ఉన్న గొల్లగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ పరీక్ష కేంద్రానికి 230 మంది విద్యార్థులను కేటాయించగా, 229 మంది హాజరు కాగా, ఒకరు మాత్రం గైర్హాజరైనట్టు ఆ పరీక్ష



కేంద్రం సూపరింటిండెంట్ డి. చంద్ర నాయక్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా విద్యా శిక్షణా సంస్థ ఆవరణలో ఉన్న విద్యాశాఖ కు సంబంధించిన పలు భవనాలు, ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ డీఈవోతో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులకు తావివ్వవద్దని, అన్ని కేంద్రాలలో అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స వంటి ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎవరు సెల్ఫోన్లు తీసుకురావద్దని చెప్పారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆమె ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## కుమ్మరి కార్పొరేషన్ ను ఏర్పాటు చెయ్యాలి

మధు కుమ్మరి సంఘం నాయకులు

భువనగిరి మార్చ్ 18 ప్రజాజ్యోతిజి కుమ్మరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరిన కుమ్మరి సంఘం నాయకులు సేవర్తి మధు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం,అధికారం లోకి రాగానే అన్ని కులాలకు కుల వృత్తి ల,కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని.ఇచ్చిన హామీ మేరకు,బీసీ కులాలలో కేవలం 14,కులాలకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు, చేసిన ప్పటికి.అందులో కుమ్మరి కులం,లేకపోవడం దుర దృష్టకర,విషయమని అన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి చేతి వృత్తిల ఆధారం పై జీవనం, కొనసాగిస్తున్న కుమ్మరి,కళా కారులకు,కార్పొ రేషన్ ఏర్పాటు,చెయ్యాలని, డిమాండ్ చేసారు.



## పదవ తరగతి పరీక్షలు హాజరైన విద్యార్థులు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 18 :
పదవ తరగతి పరీక్షలను నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకున్నారు. సోమవారం రోజున మొదటి తెలుగు



పరీక్షలు నిర్వహించగా కేంద్రంలోకి వెళ్లే విద్యార్థులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థులు 217 మంది పరీక్షలు, అలాగే రెండవ సెంటర్ అయినటువంటి నీలా ఉన్నత పాఠశాల సెంటర్లో 121 మంది పరీక్షాను రాసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## పి వి ఆర్ చాయ్ పే చర్చ

ప్రజాజ్యోతి, నందిపేట్.
కాంగ్రెస్ పార్టీ అర్మూర్ నియోజక వర్గ ఇంచార్జి పి వినయ్ రెడ్డ్ సోమవారం నందిపేట్ మండలము లో సుడిగాలి పర్యటన చేసిన సందర్భంగా పలు గ్రామాలు పర్యటించి కార్యకర్తలతో కలిసి టి తాగి గ్రామాల్లో అవసరమైన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని



కాంగ్రెస్ ప్రజా పాలన తో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్మూర్ నియోజక వర్గా అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కెటయించి నియోజక వర్గం ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నందునా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నియోజక వర్గం నుండి 40 వేళ భారీ మెజారిటీతో ఎం పి ని గెలిపించి సి ఎం రెవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వలని నాయకులను కార్యకర్తలను కోరారు.
పర్యటనలో ఆయనతో పాటు నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మెన్ యల్లా సాయిరెడ్డి, సీనియర్ నాయకుడు తొండకూర్ మాజీ సర్పంచ్ దశ గౌడ్, పార్టీ నందిపేట్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపధ్యక్షుడు ఇంద్రుడు, , పిప్పేరా సాయి రెడ్డి, ప్రశాంత్, చీంరాజపల్లి ఎంపిటిసి శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ ఘనంగా నిర్వహించారు

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ( ప్రజా జ్యోతి మార్చ్ 18)
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడీ లబ్ధిదారులతో పోషణ పక్వాడ అవగాహన సదస్సును వారి వారి కేంద్రాలలో నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక పోషణలో భాగంగా ప్రతి ఒక్కరూ సరైన సమయంలో పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంతో ఉ ండాలని సూచనలు చేశారు. అదేవిధంగా





చిరుధాన్యాలను తిసుకోవడం వలన ఆరోగ్యం మెరుగుపడుతుందని, పౌష్టికాహార లోపం లేకుండా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తుందని వాటిని సరైన సమయంలో సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. అంతేగాక ఆడపిల్లల్లో హార్మోన్ల సమతుల్యత లోపిస్తుంది. దీంతో వారు పౌష్టికా ఆహార లోపం తో బాధపడడం జరుగుతుందని, ముఖ్యంగా తగిన సమయానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆరోగ్య సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి కేంద్రాలలో ప్రతిజ్ఞ చేయడం తో పాటు లబ్ధిదారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్ల టీచర్లు కమల, సుధారాణి, శోబా, మాధవి, అనసూయ, మంగమ్మ, ఇంద్రాణి, సృజన, గలవ్వ,సుజాత, హెల్పర్ లు, లబ్ధిదారులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి 500 ల మందితో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

బాల్కొండ, ప్రజా జ్యోతిబీ
ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ,వార్డ్ మెంబర్లు జల్కార శంకర్,చింతకింది నరసయ్య,జక్క భోజన్న ,నేర నరసయ్య,పోల మని, గైన భూమేశ్వర్,శివలింగం, ఉ దయపాల్,గంగాధర్,రమేష్, బాలయ్య,రాజేశ్వర్,జువ్వన్న, నరేష్,గంగాధర్ ఆటో యూనియన్ మున్నా అనిల్, భీమేష్ మరియు మాల సంఘం మాదిగ సంఘం,ఆటో యూనియన్,యాదవ సంఘం, గంగపుత్ర సంఘం,చాకలి సంఘం,ఆదివాసి సంఘం సభ్యులు ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పరిపాలన ప్రజల ఆశయాలకు అనుగుణంగా





కొనసాగుతుందని ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ప్రజలు స్వేచ్ఛగా స్వాతంత్రంతో మెలుగుతున్నారని బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, మోర్తాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు,ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి ,డిసిసి ఉపాధ్యక్షుడు శివకుమార్ జక్క రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్కొండ లో బోగస్ సర్వే

బాల్కొండ, ప్రజా జ్యోతిబీ
నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో కోట్లాది రూపాయల విలువ గల ప్రభుత్వ భూముల్ని కబ్జాలు చేసిన "భూకబ్జా దారులు ప్రభుత్వం ద్వారా
సర్వే చేస్తున్న బృందం"వేనకాలె ఉండటంలో అర్థం లేదని తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్,యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రెటరీ జనరల్ బి.అర్.నర్సింగ్ రావు,ఆందోళన వ్యక్తం చేశారు. లిహద్దు రాళ్ళు కుదింపు లో అర్థం ఏమిటిలి బాల్కొండ గ్రామంలో సర్వే నంబర్ 1333 గవర్నమెంట్ భూమి 224 ఎకరాల 19 గుంటలు ప్రభుత్వ భూమి ఉంది గతంలో జిల్లా కలెక్టర్ గారు సర్వే చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 12 నుండి సర్వే బృందానికి నయకత్వం వహి%శీ%చిన వెంకటేశ్వర్లు సర్వే చేసి హద్దులు చూసి ఒక గుర్తింపు రాయిని పాతి%శీ%చడం జరిగింది. ఇది ఇలా ఉండగా మళ్ళీ సోమవారం రోజు మళ్ళీ సర్వే బృందానికి నయకత్వం వహిస్తున్న వెంకటేశ్వర్లు రీసర్వే అని గతంలో పాతిన హద్దురాల్లు కాకుండా మళ్ళీ ప్రభుత్వ భూమిని కుదించి మళ్ళీ హద్దు రాళ్ళు పాతడంతో కోట్లాది విలువ గల ప్రభుత్వ భూముల్ని భూ కబ్జా దారులకు వదిలి వేసినట్లు ఉందనీ దీనిపై రాష్ట్ర ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు నర్సింగ్ రావు అన్నారు. ఇది ఇలా ఉండగా ఒక సారి సర్వే చేసి పాతిన హద్దు రాళ్ళు తొలగించి మళ్ళీ నూతనంగా హద్దు రాళ్ళు పాత దంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇందులో సర్వే అధికారులు భూ కబ్జాదారులకు సహకరిస్తున్నారని ప్రజలు యువజన సంఘాల వారు అనుమానిస్తున్నారు.
ఇందులో మతలబు ఏమిటి ? ప్రభుత్వ భూముల్ని కబ్జాలు చేసిన వారితో సర్వే బృందం వారు కొందరిని వెంట తీసుకోని సర్వే చేయడంలో మతలబు" ఏమిటో ఇందులో "అమ్మయ్యా – లోపాయి కారి ఒప్పందం ఏమిటో "అల్ల కొండ ఖిల్లా లో ఆగమై తిరుగుతున్న "బేతాలునికే ఎరుక " అని ప్రజానీకం అనుకుంటున్నారు. ఈ విషయంలో రెవెన్యూ యంత్రాంగం గాని పంచయత్ చట్టం ప్రకారం గ్రామంలో ప్రభుత్వ భూముల్ని కాపాడే ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ గాని.రెవెన్యూ యంత్రాగం ప్రభుత్వ భూముల రక్షణ కోసం పట్టించుకొనే నాథుడే లేదని ఆయన తీవ్ర ఆందోళన చెందు తున్నారు. లిరీ సర్వే కోసం ఫిర్యాదులి బాల్కొండ లో గత ఫిబ్రవరి 12 నుండి నత్త నడక తో పాటు లోపాయి కారి ఒప్పందాలు సర్వే లో లోపాలు గురించి రాష్ట్ర భూ కొలతల సంచాలకులు ఫిర్యాదు చేసి మళ్ళీ రీ సర్వే ను వేరే జిల్లా సర్వే యంత్రాగం ద్వారా చెయ్యాలని కోరుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్,యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రెటరీ జనరల్ బి.అర్.నర్సింగ్ రావు వివరించారు.







## వాగ్దేవి హై స్కూల్ పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వాగ్దేవి హై స్కూల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరు పై సంతృప్తిని వ్యక్తం చేశారు. మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని 62 పరీక్ష కేంద్రాలలో 11,962 మంది విద్యార్థులకు గాను 11,940 మంది విద్యార్థులు హాజరయ్యారు. 22 మంది విద్యార్థులు గైరాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. ప్రైవేట్ గా పరీక్ష రాయడానికి 24 మంది విద్యార్థులకు గాను ఐదుగురు హాజరయ్యారు. 19 మంది గైరాజరైనట్లు పేర్కొన్నారు.

## మైన్స్, జియాలజీ జిల్లా అధికారిగా నాగేష్ బాధ్యతలు స్వీకరణ

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 18.
నారాయణపేట జిల్లా నుండి బదిలీ పై వచ్చిన నగేష్ మైన్స్ అండ్ జియాలజీ సహాయ



సంచాలకులుగా సోమవారం పదవి భాద్యతలు చేపట్టారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇక్కడ సహాయ సంచాలకులుగా పనిచేసిన క్రాంతి కుమార్ ఇటీవలే బదిలీ అయిన విషయం విదితమే

## నిజాంసాగర్ లో పదో తరగతి పరీక్షలకు ఇద్దరు గైర్హాజరు

నిజాంసాగర్ మార్చి 18 ప్రజాజ్యోతి
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని పదో తరగతి 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో దేవి సింగ్ తెలిపారు. ఇందులో నిజాంసాగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 140మంది విద్యార్థులకు గాను 130మంది విద్యార్థులు హాజరయ్యారు, అచ్చంపేట్ లోని టీఎస్ మోడల్ స్కూల్లో 171మంది విద్యార్థులకు గాను 170మంది విద్యార్థులు హాజరయ్యారు, మహమ్మద్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 131మంది విద్యార్థులకు గాను 131 విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. మూడు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల మొత్తం 442మంది విద్యార్థులకు గానూ 440 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు.



## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

రాజంపేట మార్చి 18( ప్రజాజ్యోతి):
ప్రమాదవశాత్తు యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో సోమవారం ఉదయం జరిగింది. వివరాలకు వెళ్తే



తలమడ్ల గ్రామానికి చెందిన నర్మల ప్రవీణ్ వయస్సు(32) అనే యువకుడు సోమవారం ఉదయం 6 గంటల సమయంలో నల్ల నీరు పట్టడానికి నీళ్ల మోటార్ స్విచ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు స్విచ్ ద్వారా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోగానే స్థానికులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు నిర్ధారించి యువకుడు మృతి చెందాడు అని తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి సగృహానికి తీసుకొచ్చారు. మృతునికి భార్య ఆరు నెలల కుమారుడు కలడు. అందరి నోట ప్రవీణ్ అనే పిలిపించే యువకుడు దూరం అవ్వడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృత్యుని భార్య నిఖిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పాల్వంచ ప్రజాజ్యోతి మార్చి 18.
మండలంలోని
సోమవారం ఉదయం 11 గంటలకు మాచారెడ్డి ఎస్ఐ కి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా సిబ్బందితో కలిసి వెళ్లి ఆరేపల్లి స్టేజ్ తులసి ఆయిల్ మిల్ దగ్గర కామారెడ్డి వైపుగా వెళ్తు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను ఆపి అట్టి డ్రైవర్ను విచారించగా అట్టి ట్రాక్టర్ లో ఉన్న ఇసుకకు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున అట్టి ట్రాక్టర్ ను ఎస్సై మాచారెడ్డి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

## ఇంటి పన్నులను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చెల్లించాలి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 18 :
గ్రామాలలోని ఇంటి పన్నులను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి సుమన్ అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గం



గ్రామంలో సోమవారం ఇంటి పన్నుల వసూళ్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమ నిర్వహించారు. ఇంటి పనులను చెల్లించినట్లయితే గ్రామ అభివృద్ధికి ఆర్థికంగా దోదపడతాయన్నారు. స్పెషల్ డ్రైవ్ లో ఇంటి పనులను వసూలు చేయగా 12 వేల421 రూపాయల వరకు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, రజని, కారోబార్ మహేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 18 :
మూగజీవాలకు ముందస్తుగా గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించారని పశు వైద్యాధికారి విట్టల్ సూచించారు. రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో గల గేదెలకు,



ఆవులకు సోమవారం గాలికుంటు టీకాలను వేశారు. వాతావరణం లో మార్పులో భాగంగా మూగజీవాలకు ముందస్తుగా గాలికుంటు టీకాలను వేయిస్తే వాటి యొక్క సంరక్షణకు దోహదపడతాయన్నారు. గ్రామంలో సుమారు 467 కు పైగా గేదెలకు, ఆవులకు టీకాలను వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు భీమ్రావు, నరేష్, శశిరేఖ, భాస్కర్, యశ్వంత్, లక్ష్మణ్, సావిత్రి, వైద్య సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## జగిత్యాల సంకల్పయాత్ర సభకు తరలిన భాజాప నాయకులు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 18 :
భారతీయ జనతా పార్టీ తలపెట్టినటువంటి సంకల్పయాత్ర జగిత్యాల సభకు రెంజల్ మండలం నుండి భారీ ఎత్తున భాజప నాయకులు సోమవారం తరలి వెళ్లారు. రాబోయే పార్లమెంట్



ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించాలంటూ తలపెట్టినటువంటి సంకల్పయాత్ర సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రావడంతో భారీ ఎత్తున భాజపా నాయకులు సభకు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్, మండల అధ్యక్షుడు గోపికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఇర్ల రాజు, మండలములోని శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### 6వ మహాజన సభలో సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలాజీ

బిచ్కుంద మార్చ్ 18(ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక సొసైటీలో నిర్వహించిన 56వ మహాజన సభలో రైతులను ఉద్దేశించి సొసైటీ చైర్మన్ నాల్చార్ బాలాజీ మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పంట నష్టం




అంచనా వేసి రైతులకు సరైన న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా సొసైటీలో రైతుల తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం కు సహకరించాలన్నారు అలాగే రైతులకు సబ్సిడీతో విత్తనాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రుణాలను 30 లక్షల వరకు రైతులకు అందజేయాలని ఎండి, పి. క్రాంతి కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్, సొసైటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్
- కట్టు దిట్టమైన చర్యలు చేపడతాం: జిల్లా ఎస్పీ డా బాలస్వామి



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ,ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు నమోదుపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సాధారణ లోకసభ ఎన్నికల నేపథ్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మెదక్ పార్లమెంట్ జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హల్ లో రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ బాలస్వామి తో కలిసి జిల్లాలో ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.సివిజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట,మెదక్ ,నర్సాపూర్,సంగారెడ్డి, పటాన్చెరువు, దుబ్బాక, గజ్వేల్

### 7 అసంబ్లీ సెగ్మెంట్స్

లలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 18 లక్షల 12 వేల 858 మంది ఓటర్లు,ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందని, పోలింగ్ సిబ్బంది మొదటి రెండవ, తుది, రాండమైజేషన్ పార్లమెంట్ పరిధిలో ఉన్న మొత్తం ఎన్నికల సిబ్బంది తీసుకొని చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు.
రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను,వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.

### ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ,

నెంబర్, ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.
రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.
ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

### పకడ్బందీ చర్యలు తీసుకుంటాం.. ఎస్పీ

ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు.అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి18:** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డిఇఓ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ వెంట తాసిల్దార్ ఆంజనేయులు చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

## వైద్యాధికారి శ్రీరామ్‌ను కలిసిన టీఎన్జీవోలు



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి:** నూతనంగా మెదక్ జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి శ్రీరాముని సోమవారం టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మెదక్ యూనిట్ కార్యదర్శి శ్రీకాంత్, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, డాక్టర్ నవీన్, పర్యవేక్షకుడు సుధాకర్, ఉద్యోగులు జగదీశ్వర్, అన్వర్ లు ఉన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రివ్యు సమావేశం



**జహీరాబాద్, మార్చ్ 18(ప్రజా జ్యోతి న్యూస్ )** సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ అధికార నివాసం నందు జరిగిన కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు, నారాయణ్ ఖడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

* ఎంఈఓ బుచ్చా నాయక్



**శివంపేట ప్రజాజ్యోతి:** ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు, శివంపేట మండలంలో నాలుగు పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ బుచ్చ నాయక్ తెలిపారు,సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని శివంపేట,చెంది, దొంతి,గోమారం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ప్రారంభమైనయని అన్నారు, మండలంలో మొత్తం 499 మంది విద్యార్థులకు గాను 269 బాలురు,230 బాలికలు ఉన్నట్లు తెలిపారు, విద్యార్థులు 15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని వారు సూచించారు,పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు బస్సులలో వారి హాల్ టికెట్ చూపించి ఫ్రీగా ప్రయాణం చేయొచ్చు అని ఎంఈఓ బుచ్చ నాయక్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## చిరుధాన్యాలు,పోషకాహారంపై అవగాహన సదస్సు

**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి ఆదేశాల మేరకు శివంపేటలో పి హెచ్ సి హాస్పిటల్ లో పోషణ పక్వాడ లో భాగంగా గర్భిణీలకు చిరుధాన్యాలు,పోషకాహారం పై అవగాహన కల్పించి,అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుమతి,సంతోష,స్థానిక డాక్టర్ సాయి సౌమ్య,డాక్టర్ సంధ్య, అంగన్వాడి టీచర్లు,హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రజాప్రతినిధులు ఎన్నికల నియామవళి పాటించాలి

* చేర్యాల సిఐ శ్రీను



**చేర్యాల ప్రజాజ్యోతి:** పదవ తరగతి పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి మానసిక ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా రాయాలని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 500 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించడం జరిగిందని, అయిదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది గుమి కూడవద్దని సూచించారు. సర్కిల్ పరిధిలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం ఎన్నికల నియమావళి గురించి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున బార్డర్ చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలు ప్రజా ప్రతినిధులు మరెవరైనా 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంబడి తీసుకొని వెళ్ళవద్దన్నారు. ఒకవేళ ఏదైనా ఎమర్జెన్సీ గురించి డబ్బులు తీసుకొని వెళితే దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంట ఉంచుకోవాలన్నారు.పర్మిషన్ లేకుండా గోడలపై రాతలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని సూచించారు.గ్రామాలలో ఎవరైనా ప్రచారానికి వస్తే అడ్డుకోవద్దని ప్రజాస్వామ్యం దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని తెలిపారు.ఎన్నికల ప్రచార వాహనాలకు జెండాలు, మైకులు పెట్టే సమయంలో తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల కోడ్ ఆదేశానుసారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ ( మల్టీ పర్పస్) ఇందిరా నగర్ జడ్పీ హైస్కూల్ లలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి.సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగ జిల్లా కలెక్టర్ సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్ (మల్టీ పర్పస్), ఇందిరానగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను, సెక్యూరిటీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ లను ఆదేశించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల సమీపంలో ప్రజల గుమి కాకుండా చూసుకోవాలని, ఏదన్న ఇబ్బంది కలిగితే పోలీస్‌కు సమాచారం అందించాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షల నిర్వహించాలని, ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో నిర్వహించాలని అన్నారు. త్రాగునీరు మరుగుదొడ్లు సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, ఎండాకాలం కాబట్టి విద్యార్థులకు అందుబాటులో ఓఆర్ఎస్ తోపాటు అవసరమైన మందులతో వైద్య శిబిరం తప్పక అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్యాకేజీల కోసం కాదు ప్రజాసేవకు

బిఆర్ఎస్‌లో చేరిన, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



**జగదేవపూర్, మార్చి 18ప్రజాజ్యోతి:** తెలంగాణ వాదానికి బహుజన వాదం తోడైతే పేదలకు మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో బిఆర్ఎస్ లో చేరినట్లు బిఎస్పి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ సమీపంలో మాజీ సీఎం చంద్రశేఖర రావు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన తెలంగాణ వాదానికి బహుజన వాదం కలిస్తే బాగుంటుందని పొత్తు పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. కాగా పొత్తు రద్దు చేసుకోమని బీఎస్పీ దేశ అధ్యక్షురాలు మాయావతి తమపై ఒత్తిడి తేవడంతో తమకు ఇష్టం లేక బీఎస్పీని విడిడడం జరిగిందన్నారు. బిఎస్పి నుంచి బయటికి వచ్చానే తప్ప బహుజన బలగానికి నిరంతరం అండగా ఉంటూ బహుజన వాదం కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలి పారు. నేను గొర్రెల మందలో ఒక గొర్రెను కాలేనని, మా కార్యకర్తలు ఆర్థికంగా పేదలు కావచ్చు గాని సైద్ధాంతికంగాపేదలు కాదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నన్ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నాడని బెదిరింపులకు లొంగని నేతనని తెలిపారు. తెలంగాణ ప్రజలకు తోడై పాలమూరు బిడ్డలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. పేద ప్రజలకు న్యాయం చేయడమే తన లక్ష్యమని ఆ దిశగా బిఆర్ఎస్‌లో ఉంటూ వారి సంక్షేమం కోసం నిరంతర సైనికుడిగా ఉద్యమిస్తానని పేర్కొన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు విజయకుమార్ విజయ్, ఆర్య దాసరి, హనుమయ్య, రాష్ట్ర కార్యదర్శి లు సైదులు, అరుణా, నిర్మల, సంజయ్, కేశవరావు, సుమారు వందకు పైగా నేతలు బిఎస్పి నుంచి బిఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంహన్ రెడ్డి, ఎమ్మెల్యే బాల్క సుమన్, బాలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బురుగుపల్లి ఘటనపై సమగ్రావిచారణ జరిపి



**చిన్నకోడూర్, మార్చి 19 ( ప్రజా జ్యోతి):** హవేలీ ఘనపూర్ మండల్ బురుగుపల్లి గ్రామంలో ముదిరాజులకు సొసైటీలో సభ్యత్వాల ఇవ్వడానికి మత్స్యశాఖ అధికారులు స్కిల్ టెస్ట్ నిర్వహించి నెలలు గడిచిపోతున్న అప్పటికే సొసైటీలో ఉన్న బెస్తలు ఒప్పుకోకవడంతో అధికారులు కూడ ఏమి చేయకపోవడంతో గత శుక్రవారం రోజు బెస్తలు చెరువులో చేపలు పట్టడానికి పోయిన విషయం తెలుసుకొని ముదిరాజ్ యువకులు చెరువు వద్దకు పోయి చేపలు పట్టవద్దు మాకు కోర్టు ఆర్డర్ ఉన్నది మమ్ములను సొసైటీలో చేర్చుకోవాలి అని కోరగా బెస్తవాళ్ళు గొడవకు దిగి ముదిరాజ్ యువకులపై దాడి చేయడంతో నీటిలో పడిపోయిన కొల్లూరి రాజు ముదిరాజ్ అక్కడికక్కడి మృతి చెందాడు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ వెంటనే స్పందించి ప్రకటన విడుదల చేస్తూ నాటి నుండి నేటి వరకు ముదిరాజులకు అన్యాయం జరుగుతూనే ఉందని జిఓ 98/64 ప్రకారంముదిరాజులు. మత్స్యకారులుగా ఉన్నబెస్తవాళ్ళకుముందుగ సొసైటీ ఐతే అందులో అవకాశంఉన్నముదిరాజులను చేర్చుకోవడం లేదని అడుగుతే కొట్టి చంపుతుంనారని బురుగుపల్లి ఘటనను ముదిరాజ్ సంఘం పక్షాన కండిస్తున్నానని రాజు మరణానికి కారణమైన వారిపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనీ లేకుంటే చలో బురుగుపల్లి ప్రకటించి రాష్ట్ర ముదిరాజులను ఏకం చేసి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా స్పందించకుంటే గత ఎన్నికలకు ముందు రాష్ట్రంలో జరిగిన ర్యాలీలు నిరసనలకంట్టే మిక్కిలి పోరాటం మొదలు పెడుతామని ఆలా జరిగితే ముదిరాజులను ఆపడం ప్రభుత్వ తరం కాదని ఆ పోరాటంలో ఏమైన జరగవచని ముదిరాజుల సహనాన్ని ప్రభుత్వం కానీ అధికారులు కానీ బెస్తలు కానీ పరిక్షించవద్దని అన్నారు.

## పశు వైద్యధికారి సునీల్ దత్ ఆధ్వర్యంలో పశురోగ నివారణ



**ఝరాసంగం, మార్చ్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పశు వైద్యధికారి సునీల్ దత్ ఆధ్వర్యంలో పశురోగ నివారణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పశువులకు గాలికుంటూ వ్యాధులు రాకుండా టీకాలు వేస్తున్నట్లు సునీల్ దత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని రైతులు పశువులకు వ్యాధి సోకకుండా ముందు గానే టీకాలను వేయించుకో వాల్సిందిగా రైతులకు సూచించారు. ఎఫ్ఎండి టీకాల కార్యక్రమం నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాములు, శివ కుమార్ ఓస్ శోభారాణి ఓస్ ఫార్మర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

## కాలనీలో రోడ్డు సౌకర్యం కల్పించి మాకు న్యాయం చేయాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణంలో సర్వేనెంబర్ 1340లో ప్రభుత్వం కేటాయించిన ప్లాట్ల లో ఇల్లు కట్టుకుని నివసిస్తున్న తమకు అంబేద్కర్ నగర్ కు చెందిన కొంతమంది రోడ్డు లేకుండా చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో హౌసింగ్ బోర్డ్ రోడ్డు లో అక్రమ నిర్మాణం చేపట్టడం వల్ల ఇబ్బంది పడుతున్న 32 ఇళ్లకు సంబంధించిన సభ్యులు మాట్లాడారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ సమీపంలో గత పది సంవత్సరాలుగా ఇల్లు కట్టుకుని జీవిస్తున్నామని ఎప్పుడూ లేనిదే కొత్తగా తాము వినియోగించుకుంటున్నా రోడ్డుకు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. రోడ్డుకు అడ్డంగా నిర్మాణం చేపట్టడాన్ని అడ్డుకున్నందుకు తమపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్ని రోజులు వినియోగించుకుంటున్నారు రోడ్డులో ప్రజల అవసరాల కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్లైన్, ఎలక్ట్రిసిటీ స్తంభాలు నిర్మాణం చేశారన్నారు. తాము ప్రభుత్వానికి అన్ని రకాల టాక్సులు చెల్లిస్తూ జీవిస్తున్నామని. తమకు రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది అవుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయంపై కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ లతో పాటు వన్ టౌన్ లో ఫిర్యాదు చేశామని. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో కాలనీ వసులు ఖమ్మంపల్లి యాదగిరి, ఇరుగదిండ్ల తిరుపతి, అశోక్, లక్ష్మణ్, రాములు గౌడ్, రాములు, స్వామి, తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## లైసెన్స్ ఉన్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలి

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** పార్లమెంట్ సాధారణ ఎన్ని కల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ ఉన్న తుపాకులను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల : 25 వ తేది లోపు డిపాజిట్ చేయాలి అన్నారు.కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చు.అన్నారు 25వ తేదీ లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై కేంద్ర, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అన్నారు పారదర్శకంగా విష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు ప్రజా ప్రతినిధులు పాటించాలని సూచించారు. జిల్లాలో బార్డర్ పోలీస్ స్టేషన్లలో 10 చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు 24X7 వాహనాలు తనిఖీ నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

# ఎన్నికల ప్రచార సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,మార్చ్ 18(ప్రజా జ్యోతి): ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ ఎన్నికల ప్రచార ప్రకటనలు, కరపత్రాలలో ముద్రించే అంశాలు, ఇతర ప్రచార అంశాలకు సంబంధించి తప్పనిసరిగా ఎంసిఎంసి ద్వారా ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని సూచించారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు





సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు.

రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తీసుకోవాలని, కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసిసి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కాగా, జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్నిఅన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందన్నారు. తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు.

సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జడ్పి సిఇఓ సుధీర్, ఆర్డిఓ వంశీ చంద్ర, ఎన్నిల విభాగం సుపరింటేన్డేంట్ శ్రీనివాస్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

## - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 18(ప్రజాజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వార సంబంధిత అధికారులకు సి సి రోడ్ల కు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ కు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ పరిదిలో ఎన్ ఆర్ ఇ జి ఎస్



వ్యవస్త ను బలోపేతం చేస్తూ కూలీల సంఖ్య ను పెంచుతూ పనులు 100 శాతం పనులు పూర్తి చేయి%శీ%చాలని, గ్రామా లలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్య ను పెంచుకోవాలన్నారు. గ్రామా పరిదిలో ఉండే చిన్న చిన్న సమస్య లను మండల అధికారుల దృష్టి కి తీసుకురావాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ తప్పని సరిగా జనరేట్ చేయాలనీ, ఏ మండలం లో ఏ తేది వరకు ఎఫ్ టి ఓ జనరేట్ అయినది , ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నవి చెక్ చేసుకొని ఆ మండలాల టి ఏ లందరూ ప్రణాళిక ప్రకారం ఎఫ్ టి ఓ జనరేట్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి సుధారాణి , సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతిది మార్చి 19(ప్రజా జ్యోతి): జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు నిర్భయంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయినందున జిల్లా కలెక్టర్ పట్టణంలోని



జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి గదికి వెళ్లి పరిశీలిస్తూ పరీక్షలు రాసే విద్యార్థులు పక్క వారితో మాట్లాడరాదని, మాస్ కాపీ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో 240 మంది విద్యార్థులకు గాను 239 మంది విద్యార్థులు హాజరయారని, ఒక్కరు గైర్హజరు అయ్యారని చీఫ్ సుపరింటేన్డెంట్ కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సుపరింతెన్డెంట్ సునీత, వినయకుమార్ అబ్జర్వర్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు రైతులు పాటించాలి

- జిల్లాలో 4 రైతువేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సేవలు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా రైతులకు రైతు వేదికల లో నుండి శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు సలహాలను విని వారి సమస్యలను నివృతి చేసుకొనుట కొరకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున వికారాబాద్ జిల్లా లో 4 రైతు వేదికలలో



వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడమైనదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ రైతు వేదికలో తాండూర్ నియోజకవర్గంలోనికి యాలాల్ రైతు వేదికలలో వికారాబాద్ నియోజకవర్గ నికి మోమిన్ పెట్ రైతు వేదికలో , పరిగి నియోజకవర్గనికి గాను పూడూరు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టంలు ఏర్పాటు చేయబడినవని ఆయన తెలిపారు. ప్రతి మంగళవారం ఈ రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 నుండి 11:30 వరకు నేరుగా వీక్షించే అవకాశం కలగజేశారు తేదీ:19-03-2024 నాడు ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ వారం వరిలో ప్రస్తుతం పాటించవలసిన మెలుకువ పై డాక్టర్ బి. శ్రీనివాస్ జగిత్యాల నుండి సూచనలను రైతులకు అందజేస్తారని తదుపరి ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవలసిన మెళకువలు గురించి డాక్టర్ రాజశేఖర్ శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం డిఎస్ రైతులకు సూచనలు సలహాలు ఇస్తారని తెలిపారు. వేసవిలో సాగు చేసే కూరగాయలు వాటిపై వాడే పురుగుల మందులు అవశేషాల గురించి రైతులకు వివరిస్తారు ఈ కార్యక్రమము డాక్టర్ కె. కవిత రైతుల సందేహాలకు సమాధానం ఇస్తారని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి పాల్గొంటారని అన్నారు. రైతులు తమ తమ రైతు వేదిక ల నుండి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సొసైటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి

బషీరాబాద్ మార్చ్ 18 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన నావంద్గీ సొసైటీ మాజీ సీఈవో వెంకటయ్య తల్లి రాములమ్మ మరణించిన వార్త తెలుసుకున్న సొసైటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సీఈవో బందెయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రూ 50 వేలు దాటితే లెక్కచూపాల్సిందే

## -ఎన్నికల కమిషన్ ఆదేశాలను విధిగా పాటించాలి
## -ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
## -సహాయ రిటర్నింగ్ అధికారి ఎఆర్ఓ,ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

తాండూర్ మార్చి 18 ప్రజా జ్యోతి : పార్లమెంటు ఎన్నికల్లో ఉండడంతో 50 వేల నగదు కంటే ఎక్కువ నగదును తీసుకెళితే తగిన రసీదులు చూపాల్సిందేనని తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు సూచించారు. సోమవారం రోజు తాండూర్ ఆర్డీవో కార్యాలయంలో 56 తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్, 10 చేవెళ్ల పార్లమెంట్ పరిధి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు , తహసిల్దార్లు,పోలీసు అధికారులకు ఎన్నికల అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరుగా నమోదైన ప్రతి ఓటరు కూడ స్వేచ్ఛాయుతంగ నైతికతతో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా 100 శాతం మేరకు పోలింగ్ నమోదు అయ్యేలాగున ఓటర్లందరికీ అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు తెలిజేశారు. అక్రమంగ, మద్యం, డబ్బులను అరికట్టడానికి రెండు రాష్ట్రాల సరిహద్దులను కలిపే ప్రదేశాలు కొత్లాపూర్, మైల్వార్, నవాంద్గి ల వద్ద మొత్తం మూడు చెక్ పోస్ట్ లను ఏర్పాటు



కమిషన్ ఆదేశానుసారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ జారీ చేసిన తదుపరి ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ప్రతి ఒక్క అధికారి ఎన్నికల నియమాలను పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా అమలు చేస్తున్న సువిధ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా , సి -విజిల్, సురక్ష , మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితరాల అంశాలపై అధికారులకు రాజకీయ నాయకులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎవ్వరైనా నగదు రూపంలో రూ 50 వేలకు మించి తీసుకెళ్లిన యెడల తగు ధ్రువ పత్రాలు, రశీదులు అట్టి వ్యక్తి దగ్గర ఉండాల్సిందేనని పేర్కొన్నారు. అక్రమంగా డబ్బులు, మద్యం తరలిస్తే సీజ్ చేయడం జరుగుతుందనే విధంగా అవగాహన కలిగి ఉండాలి చేసినట్లు వెల్లడించారు.

**అధికార దుర్వినియోగానికి అవకాశం ఇవ్వొద్దు**

రాజకీయ పార్టీల నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదని . పార్టీ పనులకు పాలన యంత్రాగాన్ని వినియోగించుకోకూడదని సూచించారు. అలాగే అధికార పర్యటనలు, పార్టీ ప్రచార కార్యక్రమాలు రెండు కలిపి చేయకూడదన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఎన్నికల వ్యయంను అభ్యర్థులు చూపించాల్సి వస్తుంది అన్నారు. శంకుస్థాపనలు,రహదారుల నిర్మాణం, తాగునీటి వసతులపై హామీలు ఇవ్వకూడదన్నారు. ఈ సమావేశంలో తాహసిల్దార్లు తారా సింగ్ ,కిషన్, వెంకటేష్,తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి,ఏవో లావణ్య, ఎస్సైలు కాశీనాథ్, అశోక్ పాల్గొన్నారు .

# పారదర్శకంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ

- పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక వెల్లడి
- అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించరాదు
- ముందస్తుగా అనుమతి తీసుకున్న మీదటే సభలు సమావేశాలు
- ఎన్నికల ఉల్లంఘన ఫిర్యాదుల పరిష్కారానికి కమిటీల ఏర్పాట్లు
- 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలు
- సజావైన ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలి

ఇబ్రహీంపట్నం, మార్చి 18 (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక



తెలిపారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జూన్ 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. ముందస్తుగా అనుమతి తీసుకున్న మీదటే సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులను నియమించామని అన్నారు.

85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన 5 రోజులలోపు, అంటే ఏప్రిల్ 22వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీఎల్ఒలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 - డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలతో పాటు, ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. ప్రజలు తగిన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, కమిటీకి తగిన ఆధారాలు సమర్పించినట్లయితే వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత శాసన సభ ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని పాత్రికేయులను కోరారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఏసీపీ శంషాబాద్ కె.ఎస్.రావు, సీపీఓ సౌమ్య, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్రెడ్డి రాంరెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ శ్రేణులు

యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చే నియమితులైన రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డిని సోమవారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా



కలిసి పుష్పగుచ్చం అందజేసి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతమైన పదవుల్ని అధిరోహించాలని నాయకులు తమ ఆకాంక్షను వెలిబుచ్చుతూనే జిల్లా, నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందేలా సహకరించాలని నాయకులు చైర్మన్ ను కోరారు. అభివృద్ధికి సహకరిస్తూనే అన్ని విధాల అందుబాటులో ఉంటానని చైర్మన్ హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహా, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గులాం అక్బర్, ప్రధాన కార్యదర్శులు గడల మల్లేష్, బట్టు శ్రీనివాస్, బిసి సెల్ ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేశ, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ చినోళ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి

- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు పీ. బ్రహ్మయ్య
- వేడుకల్లో పాల్గొన్న సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

యాచారం, మార్చి 18 (ప్రజాజ్యోతి): తమ్మలోనిగూడ గేటు సమీపంలోని శ్రీ లక్ష్మీ సత్యనారాయణ గార్డెన్లో నేడు నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకల్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య సోమవారం పేర్కొన్నారు. వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ ఇతరులు హాజరు కానున్నారని తెలిపారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత మల్లు స్వరాజ్యం అని తెలంగాణ సాయుధ



పోరాటంలో మల్లు స్వరాజ్యం పోరాటాన్ని, ధీరత్వాన్ని బ్రహ్మయ్య కొనియాడారు. పార్టీ శ్రేణులు అభిమానులు, సకాలంలో హాజరై వర్ధంతి వేడుకల్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డిని కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు

(ప్రజా జ్యోతి మార్చు18/ తలకొండపల్లి)

కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రం లోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఎంపీపీలు, జెడ్పిటిసిలు ,ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లతో ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిని,నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ను కలిసి సన్మానించిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మ్యాక శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీలు,గౌత రెడ్డి సునీత సుదర్శన్ రెడ్డి, జోగు రమేష్, మల్లెకిడిఅంబాజీ , బి.సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు, కాంగ్రెస్ నాయకులు సురేందర్ ,రమేష్ యాదవ్,ఎం. ఏ.అజీజ్ తదితరులు పాల్గొన్నారు



## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు
# దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగింపు

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్
- 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -18:** మైనారిటీ గురుకులాల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాల కొరకు మార్చి 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, అలాగే 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను ( పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ %--% 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ %--% 9603313883, రామగుండం బాలుర స్కూల్%--%7331170845, రామగుండం బాలుర కాలేజీ %--% 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ - 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ - 8096286629 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నిద్రావస్థలో నిఘా? మండలంలో వరుస చోరీలు..

- నేరాల సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు



**గంభీరావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి):** నిద్రావస్థలో నిఘా నేత్రాలు గంభీరావుపేట మండలంలోని గ్రామాల్లో పనిచేయని సీసీ కెమెరాలు రోజురోజుకూ పెరుగుతున్న చోరీలు నేరాల సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిమ్మకుండిపోయాయి. మండలంలోని , గ్రామాల్లో చాలా చోట్ల వీటిని ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో మండలంలోని అయ గ్రామల గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం తో , ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల వ్యవస్థ పూ ర్తిగా మూలన పడడంతో ప్రజాప్రతినిధులు, కొం దరు దాతలు చేసిన సహకారమంతా బూడిదలో పోసినట్టుఐంది. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీసు అధికారులు వల్లించినా ఆచరణ లో సరైన పర్యవేక్షణ లేక పోవడంతో నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది. ఇదిలా ఉంటే స్థానికంగా ఉండే పోలీసు అధికారులు వీటి ఏర్పాటులో అప్పట్లో కీలకంగా వ్యవహరించారు. మండలం లోని అయ గ్రామల ప్రజాప్రతినిధుల సహకారంతో డబ్బు ల సేకరణ జరిగింది. ఇలా అనేక గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఏర్పాటైన తొలిరోజుల్లో కొంత వరకు బాగానే పనిచేశాయి. కొన్ని చోరీలు సహితం ఈ కెమెరాల వల్ల పోలీసు అధికారులు ఛేదించగలిగారు. ప్రారంభం లో కొంత ఊరటనిచ్చినప్పటికీ పర్యవేక్షణ లేకపోవడంతో నిఘా వ్యవస్థ మూలన చేరింది. చిన్నచి న్న లోపాలతో కెమెరాలు పనిచేయడం లేదు, సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసినా పోలీసు అధికారులు వాటికి మరమ్మతులు కూడా చేయించడం లేదు. వీటిని ఏర్పాటు చేయించడంలో ఉన్న శ్రద్ధ పని చేయించడంపై దృష్టి పెట్టడం లేదని చందాలు ఇచ్చిన దాతలు, పలువురు ప్రజాప్రతినిధులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎంతో సదుద్దేశంతో డబ్బులు వెచ్చించి ఏర్పాటు చేసిన ని ఘా వ్యవస్థ మూణ్నాళ్ల ముచ్చటగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే గ్రామాల్లో ఏర్పాటు చేసిన కెమెరాలు నాణ్యమైన కెమెరాలను ఏర్పాటు చేయలేదన్న విమర్శలు కూడా అప్పట్లో వెలువడ్డాయి. అందువల్లే కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని, తక్కు వ దూరంలోనే కెమెరాల్లో వీడియోలు నమోదు అవుతున్నట్లుగా గుర్తించారు. గ్రామాల్లోని కెమెరాల నిఘా వ్యవస్థను పటిష్టంగా అమలు చే యాలని ప్రజలు కోరుతున్నారు.

**పెరుగుతున్న చోరీలు..**

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చోరీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ముఖ్యంగా దేవాలయాల్లో తాళాలు వేసిన ఇండ్లలో గల్ఫ్ కార్మికుల ఇండ్లలో రోజూ ఏదో ప్రాంతంలో చోరీలు జరుగుతూనే ఉన్నాయి. వీటిలో కొన్ని మాత్రమే కేసులు నమోదవుతుండగా, మరికొన్ని కేసుల వరకు రావ డం లేదు. పగలు. రాత్రి తేడా లేకుండా చోరీలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని పోలీసులు ఛేదిస్తుండగా, మరికొన్ని విచారణ స్థాయిలోనే కొనసాగుతున్నాయి. కొన్ని చోరీలు కేసుల నమోదు వరకు రా కుండానే వెనుతిరుగుతున్నాయి. పోయిన వస్తువులు విలువైనవా కాదా అని కాకుండా నేరస్తులను పట్టుకుని శిక్షిస్తే మళ్లీ అలాంటి సంఘటనలకు పాల్పడకుండా ఉంటారని బాధితులు వ్యక్తపరుస్తున్నారు. చోరీలు పెరుగుతున్నందున రాత్రిళ్ళో పెట్రోలింగ్ చేసే అధికారులు ప్రధాన కూడళ్లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాల నుంచి ఫొటోలు దిగడం వరకే ప్రాధాన్యతనిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా నిఘా నేత్రాల మరమ్మత్తులు చేపట్టి అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నికల కమీషన్
# మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి
- రాజకీయ పార్టీల సమావేశాలు,ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు
- వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి -18:** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని , రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రచారం పాఠశాలలో నిర్వహించవద్దని, ఎక్కడ చిన్న పిల్లలను ఉపయోగించడానికి వీలు లేదని, ప్రచారంలో భాగంగా వ్యక్తిగత విమర్శలు, దాడులు చేయరాదని, గతంలో పెద్దపల్లిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, ప్రస్తుతం అదే స్ఫూర్తితో రాబోయే లోక్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితా లో నమోదు చేయాలని, ఓటర్ జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు చెక్ చేసుకోవాలని, ఓటరు జాబితా లో పేరు లేని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్
# చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెంద్రు రమాదేవి

- వైస్ చైర్మన్‌గా శ్రీపతి బానయ్య
- ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారి వి హనుమ నాయక్






**మంథని, మార్చి 18 (ప్రజాజ్యోతి)** కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిచే నియమించబడిన అధీకృత అధికారి వి.హనుమ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటీఫికేషన్ సంఖ్య 261/%యూజుజ-ఖాదీం%/2024, తేది:07.03.2024 ననుసరించి మంథని మున్సిపాలిటీ కార్యాలయములో చైర్ పర్సన్, వైస్-చైర్ పర్సన్ పరోక్ష ఎన్నిక (ఆకస్మిక) కొరకు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించబడినది. అనంతరం చైర్ పర్సన్ ఎన్నికకు గాను పెంద్రి రమ ,13 వ వార్డు కౌన్సిల్ సభ్యులు గుండా విజయ లక్ష్మి 1వ వార్డు కౌన్సిల్ సభ్యులు చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా, వేముల లక్ష్మి ,12వ వార్డు కౌన్సిల్ సభ్యులు బలపరచగా పెంద్రి రమ ,13 వ వార్డు మంథని మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. తదుపరి వైస్ చైర్ పర్సన్ ఎన్నికకు గాను శ్రీపతి బానయ్య ,10వ వార్డు కౌన్సిల్ సభ్యులు చొప్పకట్ల హనుమంత రావు, 9వార్డు కౌన్సిల్ సభ్యులు వైస్ చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా, వడ్లకొండ రవి,11వ వార్డు కౌన్సిల్ సభ్యులు బలపరచగా శ్రీపతి బానయ్య మంథని మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులు గుండా విజయ లక్ష్మి,కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, కొట్టే పద్మ, చొప్పకట్ల హనుమంత రావు,వడ్లకొండ రవి, వేముల లక్ష్మి,హాజరైనారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

- 5నిమిషాలు ఆలస్యం అయిన అనుమతి
- ఉమ్మడి జమ్మికుంటలో 1107మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరు
- మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్



**జమ్మికుంట, మార్చి18(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జమ్మికుంట మండల లో 8 పరీక్ష కేంద్రాలు ఉండగా ఉదయమే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను పరీక్ష సమయానికి సెంటర్‌లోకి అనుమతించారని మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు..నిర్ణీత పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ , డిపార్ట్ మెంటల్ అధికారులకు తెలిపమని అన్నారు.. మొదటి రోజు తెలుగు పరీక్షకు జమ్మికుంట పట్టణంలో 5 పరీక్ష కేంద్రాలు ఉండగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆబాది జమ్మికుంట లో 175 మంది విద్యార్థులు, మాస్టర్ యస్ వి పాఠశాలలో 112 మంది విద్యార్థులు,ఆవాస విద్యాలయం పాఠశాలలో 230 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజరయ్యారని, జమ్మికుంట మండలంలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24మంది విద్యార్థులు హాజరయ్యారు.. జమ్మికుంట మండలంలో 961 మందికి గాను 960 మంది తెలుగు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు....ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 మంది విద్యార్థులకు గాను ఒక్క విద్యార్థి గైర్హాజరు కాగా టేకుర్తి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో 50మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.... ఉమ్మడి జమ్మికుంటలో 8 పరీక్ష కేంద్రాలకు గాను 1107 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1105 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని తెలిపారు.... పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రతిరోజు పరీక్ష సమయానికి గంట ముందు హాజరై ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొందాలని మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ సూచించారు.

# ఎంపీఓపై మహిళా ఎంపీపీ దాడి హేయమైన చర్య

- ప్రభుత్వ అధికారిపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన



**జమ్మికుంట, మార్చి 18 (ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల ఎంపిఓ శ్రావణ్ కుమార్ పై ఎంపీపీ వెంకట రాధా చెప్పుతో దాడి చేయడం హేయమైన చర్య అని ఆ చర్యకు నిరసిస్తూ జమ్మికుంట మండల ఆఫీస్ ముందు నల్ల బ్యాడ్జి లతో సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు ఎంపీ ఓ పై మహిళా ఎంపీపీ తన ఛాంబర్ లోకి పిలిపించుకొని చెప్పుతో దాడి చేయడానికి నిరసిస్తూ జమ్మికుంట మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ అధికారులు సిబ్బందిపై ప్రజాప్రతినిధులు దాడులకు దిగడం హేయమైన చర్య అని ఇలాంటి వాటిని సహించేది లేదని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఉద్యోగులను కాపాడాల్సిన బాధ్యత చేపట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగికి భద్రత లేకుండా పోతుందని ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకోబోతుందని మేము ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏఈ పిఆర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు సరైన న్యాయం జరగలేదు

- పేదలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలుచేస్తోంది
- ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్ చేరిన సెస్ డైరెక్టర్‌కు స్వాగతం పలికిన 'ఆది'



**వేములవాడ, మార్చి 18, (విజన్ ఆంధ్ర):** వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుంది. సోమవారం వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం దంపతులు కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస సమక్షంలో చేరడం జరిగింది.. వీరికి ప్రభుత్వం విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలు,అమలు చేస్తుందని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నచ్చి కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీలో నుండి పలువురు చేరడం జరుగుతుందన్నారు. నేటి నుంచి వారు కాంగ్రెస్ పార్టీలో కుటుంబ సభ్యులుగా ఉంటారని వారి యోగక్షేమాలను కాంగ్రెస్ పార్టీ చూస్తుందన్నారు. పది సంవత్సరాల బిఆరెస్ పాలనలో పేద ప్రజలకు సరైన న్యాయం జరగలేదన్నారు.. కేవలం ప్రకటనలకు పరిమితమైందని రంగురంగుల బ్రోచర్లలో అభివృద్ధి తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా జరగలేదన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని, గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. వెళ్లిపోయిన 20 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విటిడిఏ సమావేశం ఏర్పాటు చేసి నిధులను తిరిగి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని,దేవస్థానాన్ని రెండింటిని సమాంతరంగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని, అందుకు తగిన ప్రణాళికను రూపొంది స్తున్నామన్నారు. గుడి చెరువులో మురుగునీరు కలవకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శ్రీపాద ప్రాజెక్టుకి 1730 కోట్లు నిధులు కేటాయించిన గత పది సంవత్సరాలలో ఎలాంటి ముందడుగు జరగలేదన్నారు. నియోజకవర్గ పరిధిలో సాగునీటి రంగంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా శ్రీపాద ప్రాజెక్టును మొదటి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, సాక్షాత్తు అసెంబ్లీ బడ్జెట్ పుస్తకంలో పెట్టినట్లు గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రజలు సహాయ, సహకారాలు అందించాలన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార
## సంఘ రాష్ట్ర చైర్మన్‌గా మెట్టు సాయి కుమార్

- శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్



**జమ్మికుంట,మార్చి18 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయి కుమార్ ని హైదరాబాద్ లోని గాంధీభవన్ లో కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ కలిసి గజమాల వేసి,శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ తో బండి మల్లేష్ మాట్లాడుతూ మత్స్యకారుల సర్వతో ముఖఅభివృద్ధికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ముదిరాజ్ కులస్తులకు అండగా నిలవాలని వారు కోరినట్లు తెలిపారు.

## ఎంపీటీసీల ఫోరం
## అధ్యక్షుడుగా బుర్ర లహరిక శేఖర్ గౌడ్



**వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ అర్బన్ మండల పరిషత్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులుగా సంకేపల్లి ఎంపీటీసీ బుర్ర లహరిక శేఖర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన అర్బన్ మండల ఎంపీటీసీలకు బుర్ర లహరిక-శేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న
# ఐజీ రంగనాథ్ దంపతులు





**వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం ఐజి రంగనాథ్ దంపతులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐజి ఆలయంలోకి రాగానే అర్చకులు స్వస్తి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆశీర్వచనం మండపంలో అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, డిఎస్పి నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పవన్ తదితరులు ఉన్నారు.

## ఉచిత దంత వైద్య
## శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్,మార్చ్ 18 ( ప్రజా జ్యోతి) :** ఈనెల 20వ తేదీ బుధవారం రోజు జరిగే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులతో ఉచిత దంత వైద్య శిబిరం, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని 20వ తేదీ బుధవారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగే ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరా పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.o

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

బూర్గంపహాడ్, మార్చి 18, ప్రజాజ్యోతి :
మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం ప్రారంభమయ్యాయి. మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 168 మంది విద్యార్థుల కు 168 విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 155 మంది విద్యార్థుల కు 154 మంది విద్యార్థులు హాజరయ్యారు ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు, టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలు 170 మంది విద్యార్థుల కు 169 మంది విద్యార్థులు హాజరయ్యారు ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు . ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు119మంది విద్యార్థుల కు 118 మంది విద్యార్థులు హాజరయ్యారు .1 విద్యార్థి



గైర్హాజరయ్యారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉండడంతో పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. 4 సూపరిండెంట్లు 4డి ఓ లు 36 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 వరకు నిర్వహించారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి

పట్టుబడిన వారిలో ఎస్ బి కానిస్టేబుల్..

బూర్గంపహాడ్ మార్చి 18 ప్రజాజ్యోతి
సారపాకలో పేకాట స్థావరలపై ఆదివారం అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు .దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సారపాక లోని కండెక్స్ కాలనీలో ఓ ఇంట్లో రాత్రి పేకాట ఆడుతున్న శిబిరంపై నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు రాజ్ కుమార్ ప్రవీణ్ బృందం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు .వారి వద్ద నుండి 22 వేల రూపాయలు నగదు, ఐదు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన బూర్గంపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్న పేకటరాయుల్లో పాల్వంచ ఎస్బి కి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఉన్నారని ఎస్ఐ సుమన్ తెలిపారు.

## మారుమూల గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఓ బాటసారి..

**ఐదు సార్లు సర్పంచ్ గా చేసిన మహానీయుడు...**
**తేజావత్ సూర్యం నాయక్..**

బూర్గం పహడ్, మార్చి 18, ప్రజాజ్యోతి
బూర్గంపాడు మండలంలోని అంజనాపురం పేరు వినగానే అధికారులకు రాజకీయ నాయకులకి మొదటిగా గుర్తొచ్చే పేరు తేజావత్ సూర్యం నాయక్.



మారుమూల తండా నుంచి ఓ ఉన్నతమైన వ్యక్తి ఎదగడం కనీస రహదారులు లేని కాలంలో,వీధి దీపాలు లేని రోజులలో,వైద్యం సరిగా అంది అందని పరిస్థితిలో,ఒక పూట తిని తినని పరిస్థితుల్లో,ఊరి ప్రజల్ని ఒక తాటిపై నడిపించి చదువు వల్ల అవగాహన కలిగించి వారి పిల్లలతో పాటు గ్రామ ప్రజల పిల్లల్ని చైతన్యవంతుల్ని చేసి తన పిల్లలతో పాటు ఊరికి పిల్లలకు కూడా ఉద్యోగాలు ఇప్పించి ప్రభుత్వ కొలువలు అన్ని రంగాలలో అంజనాపురం విద్యార్థులు ఉండే విధంగా ధైర్యాన్ని చైతన్యవంతుల్ని నింపిన ఓ మహోన్నత వ్యక్తి తేజావత్ సూర్యం నాయక్ గారు. రాజకీయ ప్రస్తావన మేజర్ పంచాయతీ అయినటువంటి మొరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీకి ఐదు సార్లు సర్పంచ్ గా చేసి తనకంటూ ఒక పేరు ప్రఖ్యాతను గాంచిన వ్యక్తి.2009 అసెంబ్లీ ఎలక్షన్లో అంజనాపురం ఊరి నుంచి ముగ్గురు వ్యక్తులకి శాసనసభ టికెట్ రావడం ఈ ఊరికి రాజకీయపరంగా కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అంజనాపురం పేరు చర్చనీయా అంశంగా మారింది.ఊరిలో విద్యావంతులు అందరూ గాలిపటాలైతే తాను మాత్రం తాడు లా ఉండి అంజనాపురం గ్రామం పేరు రాష్ట్రవ్యాప్తంగా వినికిడి కలిగేలా చేసిన ఓ మహోన్నత వ్యక్తి. గ్రామ ప్రజలు కొనియాడారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్న అధికారులు

అశ్వారావుపేట, మార్చి 18, ప్రజాజ్యోతి: జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. 303 కేంద్రాల్లో విద్యార్థులు 12,341 మంది పరీక్షలు రాయనున్నారు.సోమవారం ఉదయం 9.30 గంటలకు పరీక్ష



ప్రారంభ సమయం కాగా ఆయా కేంద్రాలకు విద్యార్థులు 8.30 గంటలకే చేరుకున్నారు. పిల్లలు మొదటి సారి పబ్లిక్ పరీక్షలు రాస్తుండటంతో విద్యార్థుల వెంట తల్లి తండ్రులు, పాఠశాలలు ఉపాధ్యాయులు వచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు. 9 గంటలలోపు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లో లోపలికి అనుమతించారు. ప్రతి విద్యార్థిని అధికారులు తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తున్నారు. 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమైంది.ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఈసారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పిస్తోంది.

## బిఆర్ఎస్ పార్టీకి, క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా

**సహకరించిన పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు**
**పెద్ద బోయిన ఉమా శంకర్**

కారేపల్లి,మార్చి18, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్ద బోయిన ఉమాశంకర్



సోమవారం బిఆర్ఎస్ పార్టీకి,క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.తొడితలగూడెం ఎంపీటీసీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా గత నాలుగు సంవత్సరాలుగా పనిచేసిన ఉమాశంకర్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి,తన రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులకు అందజేశారు.తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేస్తున్నానని, ఇంతకాలం పార్టీలో తనకు సహకరించిన పార్టీ పెద్దలకు, నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# ఆగని సిండికేట్ దందా...!

**వైన్ షాపు నిల్..**
**బెల్టు షాపులు ఫుల్..**
**జోరుగా బెల్టు షాపుల నిర్వహణ..**
**గల్లీ కో బెల్ట్ షాపు..**
**అధికారులకు కానరాని వైనం..**
**ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ..**

టేకులపల్లి, మార్చి 17, ప్రజాజ్యోతి:
మండలంలో బెల్టు షాపుల జోరుగా కనిపిస్తుంది. ఇబ్బడిముబ్బడిగా గల్లీలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. వైన్ లో అమ్మితే ఎమ్మార్పీ రేట్లు అమ్మాల్సి వస్తుందని మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి మద్యం ప్రియులను జలగల దోచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. దింతో మద్యం షాపుల వద్ద నుంచి మధ్యాన్ని విక్రయాలు జరుపుతున్నప్పటికీ అధికారులకు కనిపించకపోవడం గమనార్హం. ముఖ్యంగా బెల్ట్ షాపు నిర్వహకులు ఏకంగా క్వార్టర్ పై రూ. 20 నుంచి రూ. 40 వసూలు చేస్తున్నట్లు పక్కా సమాచారం. దింతో సిండికేట్ వ్యాపారం 3 బీర్లు 6 క్వార్టర్లుగా విరాజిల్లుతుందనడంలో ఇలాంటి అతిశయోక్తి లేదు. మద్యం ప్రియుల అలవాటును సిండికేట్ నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారనేది వాస్తవం. గత కొన్ని రోజుల క్రితం ఖమ్మం నుంచి వచ్చిన స్పెషల్ స్క్వాడ్ బెల్ట్ షాపులో తనిఖీ చేయగా అధిక రేట్లు అమ్ముతుండడం వల్ల టేకులపల్లిలోని ఓ వైన్ షాపును సీజ్ చేయడం జరిగింది. అయినా కానీ సిండికేట్ దందాకు మాత్రం అడ్డుకట్ట వేయకపోవడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి. మరి ముఖ్యంగా వైన్స్ లలో కొత్త రకం



బ్రాండ్లను అమ్ముతూ మద్యం ప్రియులు అలవాటు పడిన బ్రాండ్లు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల వద్దకు వెళ్తున్నారని తెలుస్తుంది. ఆ బెల్ట్ షాపు నిర్వాహకులు ఇదే అదునుగా ఇస్తానుసారంగా దోచుకుంటున్నారనే అపవాదు ఉంది. సాధారణంగా వైన్ షాపులకు ఓ సమయం ఉంటుంది. కానీ బెల్ట్ షాపులలో మాత్రం 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం. గిరిజన ప్రాంతాలు, గ్రామాలకు మ్యాజిక్, ఆటోలలో మద్యాన్ని తరలిస్తుండడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి. ఇలా మండలంలో జరుగుతున్న సిండికేట్ దందా సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారులకు తెలిసిన తమకేమి తెలియదనే ధోరణిలో ఉండడం విశేషం. సిండికేట్ నిర్వహణపై అధికారుల దృష్టికి తీసుకెళ్తే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వమని అంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇలానే ఫిర్యాదు చేసిన వారిపై దాడులు జరిగిన ఘటనలు లేకపోలేదు. అంతేకాకుండా అధికారుల అండదండలతో ఫిర్యాదు



చేసిన వారిపై అక్రమ కేసులు పెట్టించిన దాఖాలాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా కొనసాగుతున్న మద్యం సిండికేట్ పై దృష్టి సారించి మద్యం ప్రియుల జేబులకు చిల్లు పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా జిల్లా ఉన్నతాధికారులు సైతం జర దృష్టి సారించాలని వేడుకుంటున్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన :జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 18 ప్రజా జ్యోతి.
పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ సోమవారం స్థానిక నయాబజార్ లోని




ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సజావు పరీక్షల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగాఏర్పాటు చేసిన 97 పరీక్షా కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10148, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 6429, మొత్తం 16577 మంది రెగ్యులర్, 279 మంది ప్రయివేటుగా పరీక్షలు వ్రాస్తున్నట్లు ఆయన అన్నారు. 97 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 97 మంది శాఖాధికారులు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్, 97 సిట్టింగ్ స్క్వాడ్, 1983 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఈ సందర్భంగా నయాబజార్ కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి :జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 18 ప్రజా జ్యోతి.
చెక్పోస్ట్ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక కాల్వఒడ్డు, నయాబజార్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్ పోస్ట్ ను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు,




మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ వి పి గౌతం

ఖమ్మం ప్రతినిధి మార్చి 18 ప్రజా జ్యోతి.
అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాల సందర్శన చేసి, రాజకీయ నేతల, రాజకీయ పార్టీలకు సంబంధించి క్యాలెండర్లు, పోస్టర్లు ఫోటోలు తొలగించింది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర



ఎన్నికల సంఘం లోకసభ ఎన్నికల షెడ్యూల్ ను. ఈ నెల 16న విడుదల చేసిందని, షెడ్యూల్ విడుదలైన తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్లో 24 గంటల్లో, పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద 48 గంటల్లో, ప్రయివేటు స్థలాల్లో 72 గంటల్లో రాజకీయ నేతలు, రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు, ఫోటోలు తొలగించాలని, విగ్రహాలకు ముసుగు వేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, నియమ నిబంధనలు అధికారులు, సిబ్బంది తప్పక పాటించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ యువరాజ్, ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వున్నారు.

## రైళ్ళ సాధనే లక్ష్యం: సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి

కారేపల్లి,మార్చి 18, ప్రజా జ్యోతి:
డోర్నకల్ నుండి కారేపల్లి జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డుకు గతంలో నడిచిన రైళ్లను పునరుద్ధరించాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే శాఖ ఇంతవరకు ఆ రైళ్ళను పూర్తిస్థాయిలో పునరుద్ధరించలేదని, నడుస్తున్న ఒకటి రెండు రైళ్లను కూడా కారేపల్లి లో గతంలో ఆగిన అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వలేదని అసనం వ్యక్తం చేశారు. గతంలో నడిచిన రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే అధికారులకు,పార్లమెంట్ సభ్యులకు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చి మొరపెట్టుకున్న ఫలితం లేదని అన్నారు.కరోనా సమయంలో దేశవ్యాప్తంగా రైళ్ళన్నింటినీ రద్దు చేసిన రైల్వేశాఖ కరోనా మహమ్మారి ఉధృతి తగ్గిన తర్వాత దేశవ్యాప్తంగా అన్ని రైళ్ళను పునరుద్ధరించగా,గిరిజన ప్రాంతమైన డోర్నకల్ నుండి భద్రాచలంరోడ్డు వరకు నడిచే రైళ్లలో మాత్రం ఒకటి,రెండు మినహా మిగతా రైళ్లనుహా పునరుద్ధరించకపోవడం పట్ల ఈ ప్రాంతంపై రైల్వే శాఖకు ఉన్న వివక్ష ఏమిటో స్పష్టమవుతుందని అన్నారు.అంతేగాక కారేపల్లి రైల్వే స్టేషన్లో కరోనాకు ముందు రిజర్వేషన్ కౌంటర్ ఉండగా కరోనా తర్వాత ఆ రిజర్వేషన్ కౌంటర్ ను కూడా ఎత్తివేశారు. ఈ రైల్వేలైన్ లో నిత్యం గూడ్స్ రైళ్ల ద్వారా బొగ్గు, డొలమైట్ రాయిని సరఫరా



చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న రైల్వే శాఖ ఈ రైల్వే లైన్ లోని ప్రయాణికుల సౌకర్యాలపై మాత్రం చిన్న చూపు చూస్తోందని వాపోయారు.కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్ లో రైళ్ల పునరుద్ధరణ,పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ 10 అంశాలతో కారేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డిహామా జంక్షన్ మా మేనిఫెస్టో" పేరుతో ఒక కరపత్రం రూపొందించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు స్థానం నుండి గెలిచే అభ్యర్థి కారేపల్లి జంక్షన్ రైల్వేలైన్ లో రైళ్ల పునరుద్ధరణ,రైల్వే సమస్యల పరిష్కారానికి కట్టుబడాలని డిమాండ్ చేస్తూ ఈ మేనిఫెస్టో ను ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసే ప్రతి అభ్యర్థికి ఇవ్వడం జరుగుతుందని అయన తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

వల్లభి చెక్ పోస్ట్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

ముదిగొండ మార్చి 18(ప్రజా జ్యోతి)
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సోమవారం ముదిగొండ మండలం వల్లభి చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు.ఈసందర్భంగా చెక్ పోస్టును పరిశీలించి ఎస్సై నరేష్ తో మాట్లాడారు. అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు,స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే మార్గాలలో,చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, ఆంధ్రప్రదేశ్ రాష్టం నుండి నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు.ఖమ్మం నగరం నుంచి వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారని చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు,ఇతరత్రా సొత్తును సీజ్ చేసి,సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు.ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని,పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.జిల్లాలో 12 ఎఫ్ఎస్టి,15 ఎస్ఎస్టి,2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు,10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలు



గట్టి నిఘా ఉంచామని సిపి సునీల్ దత్ చెప్పారు.తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఆయన వెంట ఎస్సై గజ్జెల నరేష్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గుమ్మెట తంబూర మోత బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వర్ధిల్లాలి

ఖమ్మం కల్చరల్ మార్చి 18 ప్రజాజ్యోతి:
ఖమ్మం జిల్లా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గుమ్మెట తంబూర మోత బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నూతన కమిటీ సమావేశము జరిగినది . ఈ సమావేశం వీరప్ప సమక్షంలో జరిగినది .

ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సిరిగిరి మెన్నెం పాల్గొని నూతన కమిటీని నియమించారు . ఖమ్మం జిల్లా బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి చైర్మన్ పస్తం సహదేవరాజు గురుజీ (గంధసిరి) , ఖమ్మం జిల్లా బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కళ్ళేం సీతయ్య (పల్లెగూడెం) , పస్తం వెంకన్న , చేర్ల కోటయ్య , కె.వి కోటయ్య రాజు , కొండపల్లి గురవయ్య , శ్రీ పాటి నాగరాజు , పస్తం రామరాజు , పస్తం రంగారావు , గంజాయి కృష్ణ , గంధం జగన్నాథం (వి.ఎం.బంజార) , సింగపూర్ శ్రీను (ముస్తాబ్ నగర్) , ఆలేటి లక్ష్మణ్ , భూతం రామచంద్ర , శ్రీ పాపతి శ్రీను , కళ్యాణం ఏడుకొండలు ను ఎన్నుకున్నారు .



## సాగర్ జలాలతో కుంటలను నింపాలి

**తాగునీటి ఎద్దడకు నివారణ చర్యలు చేపట్టాలి**
**రైతు సంఘం డిమాండ్**

ముదిగొండ మార్చి 18(ప్రజా జ్యోతి)
నాగార్జునసాగర్ జలాలు తాగునీటి కోసం సాగర్ ఎడమ కాల్వకు నీళ్లు విడుదల చేసిన ప్రభుత్వం ముదిగొండ, నేలకొండపల్లి మండలాల్లో సాగర్ జలాలతో కుంటలను నింపి వేసవికాలంలో తాగునీటి ఎద్దడ నివారణకు



చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంనీ డిమాండ్ చేశారు.సోమవారం ముదిగొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది వర్షాకాలం పంటల సీజన్ నుండి ఇప్పటివరకు సమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో సాగర జలాలు లేక,పంటల సాగు తగ్గి రైతులు, ఆయకట్టదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. యాసంగి పంటల సీజన్లో బోర్లు,వ్యవసాయ బావులు కింద రైతులు మొక్కజొన్న,వరి సాగు చేసినప్పటికీ నీళ్లు అందక అవి ఎండిపోయే దశకు చేరుకున్నాయన్నారు.18,19 మేజర్ కాలువల ద్వారా రెండు మండలాల్లో ఉన్న కుంటలను నింపి గ్రామాల్లో ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటిని అందించాలన్నారు.ఏప్రిల్,మే నెలలో తీవ్రమైన తాగునీటి ఎద్దడ అధికమవుతుందని ఆయన చెప్పారు.ఇప్పటికే వ్యవసాయభావులు, చెరువులు,కుంటలలో నీరు అడుగంటిపోయి భూగర్భజలాలు తగ్గి ఎండిపోయాయన్నారు. మేతకు వెళ్లిన పశువులకు నీరు కూడా దొరకటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న కాలంలో తాగునీరు లేక పల్లెల్లో జనం అల్లాడుతారన్నారు.ప్రభుత్వము,అధికారులు, ప్రజాప్రతినిధులు త్రాగునీటిపై దృష్టిపెట్టి సాగర్ జలాలతో ముందస్తుగా కుంటలను నింపి గ్రామాలలో నీటి ఎద్దడ లేకుండా చేయాలని వాసిరెడ్డి వరప్రసాద్ పేర్కొన్నారు.

## సొంత ఖర్చులతో అంగన్వాడి సెంటర్ కి (సింటెక్స్) వాటర్ ట్యాంక్ బహుకరణ

### కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్

కొత్తూరు మార్చి 18 (ప్రజా జ్యోతి)
కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ వాడలో కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ సొంత ఖర్చులతో అంగన్వాడి సెంటర్ కి వాటర్ ట్యాంకును



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంగన్వాడి లో నీటి కొరత ఉందని ఆయన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి సొంత కర్చులతో విద్యార్థులకు సింటెక్స్ వాటర్ ట్యాంకును అందజేశానని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాధవి గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొగ్ర జనార్ధన్ రెడ్డి,ఎరుకలి విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సాయో పోలా ఫార్ములా-ఇ విజేతగా సామ్ బర్డ్

హైదరాబాద్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :
సావో పాలో ఈ ప్రిక్స్‌లో ఫార్ములా-ఇ చరిత్రలో సామ్ బర్డ్ విజేతగా నిలిచారని ఫార్ములా-ఇ రేసింగ్ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ జట్టుతో అతని ఇదే మొదటి విజయం అని తెలిపారు. ఏబీబీ ఎఫ్ఐఏలో



నియామ్ మెక్‌లారెన్ మొదటి విజయాన్ని సాధించడానికి మిచ్ ఎవాన్స్(జాగ్వార్ టీసీఎస్ రేసింగ్)పై అద్భుతమైన ఫైనల్-ల్యాప్ కదలికతో 212 పోటీ ఓవర్‌టేక్‌లను కలిగి ఉన్న ఈ రేసును బ్రెజిల్‌లోని అత్యధిక జనాభా కలిగిన నగరంలో పదివేల మంది అభిమానులు వీక్షించారని చెప్పారు. ఇందులో రేసింగ్ రాయల్టీ బెర్నీ ఎక్లెస్టోన్ తోటి దేశస్థులు ఫెలిపే మాసా, ఎమర్సన్ ఫిట్టిపాల్డి ఉన్నారని తెలిపారు. సామ్ బర్డ్ సావో పాలోలో ప్రారంభ ఆధిక్యాన్ని నెలకొల్పారు. వ్యూహాత్మకంగా అటాక్ మోడ్‌ని ఉపయోగించి ప్యాక్‌లో ముందంజలో ఉన్నారని చెప్పారు. ఇందులో ప్రారంభ ఫ్రంట్‌రన్నర్ వెర్లీన్ కూడా ఉన్నారని తెలిపారు. రేసు అంతటా, మొదటి 15 మంది పోటీదారులు కఠినంగా వర్గీకరించబడ్డారని, తక్కువ సమయ వ్యత్యాసాలు తీవ్రమైన పోటీని పెంచాయన్నారు. బర్డ్, పోర్షే ఆఫ్ వెర్లీన్ అతని సహచరుడు ఆంటోనియో ఫెలిక్స్ డా కోస్టా, జాగ్వార్ ఆఫ్ మిచ్ ఎవాన్స్ జేక్ డెన్నిస్(ఆండ్రెట్టి ఫార్ములా ఈ) మధ్య రేసు తగ్గుముఖం పట్టిందన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్నకు ఘన నివాళులు

**హుస్నాబాద్ అభివృద్ధికి బొమ్మ ఎనలేని కృషి**
**బొమ్మ ఆశయాలను నేటితరం నాయకులు పూర్తిగా తీసుకోవాలి**
**త్వరలోనే గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి**
**హుస్నాబాద్ లో మెడికల్ కళాశాల ఏర్పాటు**
**డిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి**

హుస్నాబాద్, మార్చి 18 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న ఎంతో కృషి చేశారని టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి గుర్తు చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న వర్ధంతి సందర్భంగా అభిమానులు, పలు రాజకీయ పార్టీల నాయకులు,





కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొమ్మ వెంకన్న ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే హుస్నాబాద్ లో గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశారని తెలిపారు. హుస్నాబాద్ కు బస్సు డిపో, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. హుస్నాబాద్ లో పేరొందిన నాయకులలో సగం కంటే ఎక్కువ మంది బొమ్మ వెంకన్న వద్ద శిష్యరికం చేసిన నాయకులే ఉంటారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా అన్ని పార్టీల నాయకులతో బొమ్మ వెంకన్న స్నేహపూర్వకంగా ఉండే వారన్నారు. బొమ్మ వెంకన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయడం తోపాటు హుస్నాబాద్ లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు ఎండి హసన్, బంక చందు, భూక్య సరోజన, రవీందర్ రెడ్డి, అక్కు శ్రీనివాస్, మాడిశెట్టి శ్రీధర్, వల్లపు రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ రంగంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న మురళీమోహన్

### ఎల్.వి ప్రసాద్ ఆడిటోరియం ల్యాబ్ లో అట్టహాసంగా సన్మాన కార్యక్రమం

### మురళీమోహన్ అన్ని రంగాలలో విజయం సాధించారు: సినీ నటుడు శ్రీనివాస్ రాథోడ్

బోనకల్, మార్చి 18, ప్రజాజ్యోతి: సినిమా రంగంలో ,వ్యాపార,రాజకీయ రంగంలో అంచెలంచెలుగా ఎదిగి సినీ ఇండస్ట్రీలో 50 సంవత్సరాల పాటు విజయవంతంగా సినీ జీవితాన్ని గడిపిన నటుడు డాక్టర్ మాగంటి మురళీమోహన్ కు ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని ఎల్ వి ప్రసాద్ ఆడిటోరియం ల్యాబ్ లో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ సినీ ఇండస్ట్రీలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో ఒకసారి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రెండు సార్లు వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా సినీ నటుడు డాక్టర్ మురళీమోహన్ చేతుల మీదగా ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో శ్రీనివాస్ రాథోడ్ కు శాలువా కప్పి మెమెంటో షీల్డ్ తో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ అన్ని రంగాలలో విజయం సాధించినటువంటి గొప్ప నటుడు మాజీ మా అధ్యక్షుడు డాక్టర్ మురళీమోహన్ చేతుల మీదుగా తనకు ఘన సన్మానం జరగడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన మురళీమోహన్ 33 ఏళ్ల వయసులో సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఎన్నో విజయాలు సాధించడమే కాకుండా వ్యాపారంలో జయభేరి రియల్ ఎస్టేట్ స్టార్ట్ చేసి ఎన్నో అపార్ట్మెంట్స్ కట్టి రాజకీయ రంగంలోను ఎన్నో విజయాలు సాధించిన మురళీ మోహన్ మనకు తెలియని ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమంది ప్రజల మన్ననలు పొందారని అన్నారు.సినీ ఇండస్ట్రీలో బోనకల్ గ్రామానికి గుర్తింపు లభించేలా ప్రయత్నం చేస్తానని శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ టి పి సి ఇండియా ప్రెసిడెంట్ చైతన్య జంగా, కార్యదర్శి వర్మ పాకాల పాటి, ప్రముఖులు దామోదర ప్రసాద్, తుమ్మల ప్రసన్నకుమార్, తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ ఏ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మ రేఖ, కార్యదర్శి నూకరాజు, సహకార



దర్శి రజిని శ్రీ కాళ, రామ్మోహన్, ఆర్గనైజింగ్ కెపి రెడ్డి, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కొత్త రంగుల ప్రపంచం హీరోయిన్ శిలు,హీరో క్రాంతి, ప్రముఖ సినీ నటులు,టీవీ ఆర్టిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

### 8 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 18 (ప్రజా జ్యోతి):





పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ఉదయం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్,మాగనూర్, ఊట్కూర్,నర్వ,క్రిష్ణా 5 మండలాలలో 2800 మంది విద్యార్థులకు 15 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. చేయగా మొత్తం 2800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి వుండగా 8 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు కొనసాగగా గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి కనిపించింది. మొదటిసారి బోర్డు పరీక్షలు రాయనుండడంతో విద్యార్థుల్లో కొంత ఆందోళన కూడా కనిపించింది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కుటుంబసభ్యులు మిత్రులు పరీక్షా కేంద్రాల వద్దకు తరలివచ్చి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించి పరీక్ష కేంద్రాలకు పంపించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను పరీక్ష కేంద్రం బయట లీటర్లు తనిఖీలు చేసి కేంద్రంలోకి అనుమతించారు.
మక్తల్ లో పదవ తరగతి పరీక్షలకు గాను కేరళ హైస్కూలు సెంటర్ లో 219 మంది విద్యార్థులకు గాను 219 మంది హాజరయ్యారు. అదేవిధంగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది,జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 239 మంది హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. బ్రిలియంట్ గ్రామర్ హైస్కూలు లో 189 మందికి గాను 188 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరు అయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మందికి 200 మంది హాజరయ్యారు. అక్షర హైస్కూల్ సెంటర్ లో 193 మందికి గాను 189 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మొత్తం 1281మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా 6 మంది గైర్హాజరు కావడంతో 1275 మంది హాజరయ్యారైనట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. అదేవిధంగా క్రిష్ణ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 300 మంది విద్యార్థులకు గాను 299 మంది హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. మాగనూరు మండలంలోని కేజీ బీవీ పాఠశాలలో 222 మంది గాను 222 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఊట్కూర్ మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 112 మంది,జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 121 మందికి గాను 120 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. ఊట్కూరు మండలం పులిమామిడి జడ్పీ పిహెచ్ఎస్ పాఠశాలలో 160 మంది విద్యార్థులకు గాను 160 మంది విద్యార్థులు హాజరయ్యారు. మరియు కేజీబీవీ పాఠశాలలో 98 మంది విద్యార్థులకు గాను 98 మంది హాజరయ్యారు. మరియు నర్వ మండలం కేజీ బీవీ పాఠశాలలో 170 మంది గాను 170 మంది విద్యార్థులు హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 209 మంది విద్యార్థులకు గాను 209 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉండగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### ఎంపీడీవో రాఘవులు, తహశీల్దార్ వెంకటేష్,

బషీరాబాద్ మార్చ్ 18 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం





రోజు పార్లమెంట్ ఎలక్షన్ కు సంబంధించిన కార్యక్రమాల కోసం ఎంపీడీవో రాఘవులు, తాసిల్దార్ వెంకటేష్, ఎంపీ ఓ రమేష్ ఆధ్వర్యంలో బి ఎల్ వోల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో బషీరాబాద్ మండలంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది కాబట్టి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోల్డింగ్ లు, ఫోటోలు ప్రభుత్వ కార్యాలయాల్లో గోడలపై రాతలు ఉంటే, బస్టాండ్ రైల్వే స్టేషన్, అనుమతులేని పబ్లిక్ ప్లేస్ లలో ఏవైనా ఉంటే తప్పకుండా తొలగించాలని సూచించారు. ఓటర్లకు ప్రలోభాలకు గురి చేయడం బెదిరింపులకు పాల్పడం తప్పుడు ప్రచారం చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుందని అన్నారు, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు, ఎవరైనా 18 సంవత్సరాల నిండిన వారు ఉంటే ఓటు హక్కుకు మీ సేవలో అప్లై చేసుకోవాలి, 50 వేల పైన డబ్బులు తీసుకువెళ్తే వాటికి కావలసిన పత్రాలు చూపించాలని, అక్రమంగా మద్యం డబ్బులు తీసుకువెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రెడ్డి సంఘాలు

కూకట్ పల్లి, మార్చి 18 (ప్రజా జ్యోతి) :
తెలంగాణ ముఖ్యమంత్రి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై రెడ్డి సోదరుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు కృతజ్ఞతగా సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. ప్రతికూలంలోనూ ధనవంతులు ఉన్నట్లే పేద ప్రజలు ఉంటారని వారికి న్యాయం చేయాలని ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి తద్వారా ఆయా కులాల్లోని పేదలు లబ్ధి పొందేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పుష్పారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సేరి సతీష్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గున్నాల అనిల్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి నాగిరెడ్డి, బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, బలవంత రెడ్డి, రాం రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తదితరుతో పాటు పులి శివకుమార్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన డిఎం హెచ్ ఓ ని కలిసిన హెచ్ 1 యూనియన్ నేతలు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ 1 యూనియన్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ జాకీర్ హుస్సేన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో వ్యాధుల నిర్మూలనలో భాగంగా



జిల్లాను ముందువరుసలో ఉంచేందుకు యూనియన్ పక్షాన తమ వంతు సహకారం అందిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. అలాగే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం యూనియన్ నూతన డైరీని ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కాశీనాథ్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నక్క రాములు, మహిళా సంఘం నాయకులు సామ్రాజ్యం, గాలేమ్మ, లింగం, భాస్కర్, మల్లేశం, ఆప్తాల్మిక్ ఆఫీసర్లు శ్రీనివాస్, భద్రయ్య, తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

చిన్నకోదూర్ ,మార్చి 19 (ప్రజా జ్యోతి):
ఇబ్రాహీంనగర్, చిన్నకోదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకున్నారు. విద్యార్థులను కేంద్రాల వద్ద సిబ్బంది తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు. పర్ష కేంద్రాల వద్ద ఎలాంటి అమాచనీయ ఘటనలో చోటు చేసుకోకుండా చిన్న కోడూరు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967